( భోజన విరామం కొరకు సభను గం.1.31ని.లకు వాయిదా వేయడమైనది)

3.20 ని. AFTER LUNCH-BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 3.18 PM

(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

ANNOUNCEMENT

MR. CHAIRMAN:- I am to announce to the House that I have received the following message from the Hon'ble Speaker, Telangana Legislative Assembly:

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 27.03.2018:

1. The Telangana Appropriation Bill, 2018 (L.A.Bill No.7 of 2018).

2. The Telangana Appropriation (No.2) Bill, 2018 (L.A. Bill No.8 of 2018)."

The above Bills will be taken-up now itself.

I request the Minister for Finance to move the Motion for consideration of the Bills.

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE):- Chairman Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2018 (L.A.Bill No.7 of 2018) and the Telangana Appropriation (No.2) Bill, 2018 (L.A.Bill No.8 of 2018) be taken into consideration."

MR. CHIRMAN:- Motion moved. Now, discussion on consideration of both the Bills.

**శ్రీ ఎస్. రామచంద్ర రావు:**– అధ్యక్షా, బహుశా ఇదే ఆఖరి పూర్తి బడ్జెట్ అని భావిస్తున్నాం. తరువాత ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఉంటుంది. ఈ అప్రాప్రియేషన్ బిల్లు గురించి మాట్లాడే అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభలో బడ్జెట్ ప్రవేశపెట్టి, అనేక అంశాలపైన చర్చించడం జరిగింది. కొన్ని అంశాల గురించి ఆర్థిక శాఖ మంత్రి గారు చెప్పారు. మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా మన శాసన పరిషత్తుకు వచ్చి అనేక విషయాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలు అయింది. ఈ నాలుగు సంవత్సరాలలో అనేక విషయాల మీద ఇటు మ్యానిఫెస్టోలో గాని, ఇతర విషయాలపైన గాని వారు చాలా వాగ్దానాలు చేశారు, వందశాతం అమలు పరుస్తున్నామని చెబుతున్నారు. ముఖ్యమైన పథకాలను ప్రవేశపెడుతూ దేశంలోనే అందరికంటే ముందు ఉన్నామని ప్రతిసారీ చెబుతున్నారు చాలా సంతోషం. అయితే కొన్ని విషయాల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన అవసరముంది. ప్రాపగాండా కల్చర్ ఈమధ్య కాలంలో చాలా చూస్తున్నాం.

ఒక వార్తా పత్రికలో మొదటి పేజీలో అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వాలంటే దాదాపు రూ.60.00 లక్షలు ఖర్చవుతుంది. మనం చేసే పని ఎంత? అడ్వర్‌టైజ్‌మెంట్‌కి చేసే ఖర్చు ఎంత? ప్రాపగాండా ఎంత? అనేది ఒకసారి మనం ఆలోచించాలి. తెలంగాణలో చారాణ కోడికి బారాణ మసాల అనే ఒక సామెత ఉంది. మనం చేసింది ఎంత? చూపిస్తుంది ఎంత? ఇటువంటి ప్రాపగాండాను చూసి మురిసిపోయి, ప్రజలను ప్రభుత్వం తప్పు దారి పట్టిస్తున్నది. ఈ సభలో అనేకసార్లు విద్యా వ్యవస్థ మరియు విశ్వ విద్యాలయాల గురించి చర్చించడం జరిగింది. ఎందుకంటే నేను కూడా అకాడమిక్ కుటుంబం నుంచి వచ్చాను. మా తండ్రి గారు కూడా విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్‌గా, డీన్‌గా పనిచేశారు. నా నియోజకవర్గం కూడా పట్టభద్రుల నియోజకవర్గం కాబట్టి ఆ సబ్జెక్ట్ గురించి మాట్లాడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈరోజు ప్రభుత్వం కెజి టు పిజి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మొదటి రెండు సంవత్సరాల వరకు వినడానికి చాలా బాగుంది. కాని కెజి టు పిజి గురించి ఇన్ని రోజులు సభలో చూసిన తరువాత నాకు అర్థమైంది ఏమిటంటే, ఒక్కో కులానికి గురుకులాలు, పంతులు లేని గురుకులాలు – ఈ విధంగా కెజి టు పిజి ఉంది. వాస్తవానికి ఈ గురుకులాల కాన్సెప్ట్ ప్రాచీన భారతదేశంలో గురు ఆశ్రమం నుండి వచ్చిన కాన్సెప్ట్. అందులో విద్యార్థికి 24 గంటలు చదువు మీద నిమగ్నం చేసి, మంచి బోధన ఇచ్చి ఇతర co-curricular activities ఉండే విధంగా మన రాష్ట్రంలోని గురుకులాలు పనిచేయవలసిన అవసరం ఉంది. 24 గంటలలో 8 గంటలు మాత్రమే బోధన ఉంటుంది.

ఈరోజు ప్రభుత్వం విద్యార్థులకు గుడ్డు, నాన్ వెజ్, సన్నబియ్యం వంటి కార్యక్రమాలు చేస్తోంది. వీటితోపాటు మంచి బోధన కూడా ఇస్తారా? అని ప్రభుత్వాన్ని అడగవలసిన అవసరం ఉంది. ఎన్ని గురుకులాలలో నాణ్యమైన ఉపాధ్యాయులను నియామకం చేశారు? ఎన్ని గురుకులాలు ఈరోజు సొంత భవనాలలో నడుస్తున్నాయి? ఎన్ని గురుకులాలు అద్దె భవనాలలో నడుస్తున్నాయి? మీరు

గురుకులాలలో 8 గంటలు బోధన ఇచ్చిన తరువాత మిగతా సమయంలో సంగీత కార్యకలాపాలు గాని, క్రీడా కార్యకలాపాల కొరకు క్లాస్‌లు ఏవైనా నిర్వహిస్తున్నారా? నిర్వహిస్తే వాటికొరకు సాంకేతిక సిబ్బందిని గాని, లేదా బోధకుడిని గాని నియమిస్తున్నారా? ఇవన్నీ కూడా ఆలోచించాల్సిన అవసరముంది.

దానవీర శూరకర్ణ సినిమాలో కర్ణుడిని దృష్టిలో ఉంచుకొని దుర్యోధనుడు ఒక డైలాగ్ చెబుతాడు, 'ఇది క్షాత్ర పరీక్షే కాని క్షత్రియ పరీక్ష కాదే, కాదు, కాకూడదు'. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థి కేవలం విద్యార్థిగానే ఉండాలి. He should be only a student. సమాజాన్ని విచ్ఛిన్నంచేసే దిశలో పోయేటటువంటి ఆలోచన వారికి కలుగనీయ కూడదు. కాబట్టి ఈ దేశం పట్ల, సమాజం పట్ల, ఈ దేశంలో ఉన్న సంస్కృతి పట్ల అతని గౌరవాన్ని పెంచే దిశలో విద్యా విధానం ఉండాలి.

సర్వేపల్లి రాధాకృష్ణ గారు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే సమయంలో వారి అధ్యక్షతన ఒక కమిటీ వేశారు. ఆ కమిటీలో వారు ఒక మాట చెప్పారు. Education should be an instrument of social change and mitigate differences in society. విద్య అనేది సామాజిక మార్పుకు ఒక పరికరం కావాలి, విభేదాలను రూపుమాపాలి అని వారన్నారు. ఆర్థిక మంత్రి శ్రీ ఈటల రాజేందర్ గారు, నేను చదువుకున్న రోజులలో సిద్ధాంతమే మాకున్న వ్యవస్థ. నువ్వు లెఫ్టా, నేను రైటా అనే ఆలోచన ఉండేది కాదు. కానీ ఈరోజు విశ్వవిద్యాలయాలు చూస్తూ ఉంటే, ఎంత బాధ అనిపిస్తుందంటే అసలు మనం ఎటువైపు పయనిస్తున్నామనేది ఆలోచించాల్సిన అవసరమున్నది. ఈ విద్యా వ్యవస్థ ద్వారా ఒక మంచి బోధన ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలి. శిక్షణ మరియు అర్హత పొందిన ఉపాధ్యాయులను నియమించాల్సిన అవసరం ఉన్నది. ఈరోజు విశ్వవిద్యాలయాలు పరిస్థితి ఆ విధంగా ఎందుకు ఉన్నాయి అధ్యక్షా? There are no qualified faculty in half of the State Universities. మన రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు వస్తే రావొచ్చు అది వేరే విషయం. కాని మన రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాలలో అర్హత పొందిన ఉపాధ్యాయులు లేరు, పర్మినెంట్ ఉపాధ్యాయులు లేరు, సరైన సౌకర్యాలు లేవు. ఎంతో బాధ అనిపిస్తుంది.

ఉస్మానియా విశ్వ విద్యాలయ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నప్పుడు ముఖ్యమంత్రి గారు, రాష్ట్రపతి గారు వచ్చారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కూడా అక్కడే నిర్వహించవలసి ఉంది. కానీ అది మణిపూర్ రాష్ట్రానికి పోయింది. We have lost a beautiful opportunity. ఒక్క ఉస్మానియా విశ్వ విద్యాలయమే కాకుండా, ఈరోజు మన రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వ విద్యాలయాలలో సగం మంది అధ్యాపకులు కూడా లేరు. But we are speaking of quality education. What is that quality education which you are giving to Telangana students?

ఈనాడు మన కెటిఆర్ గారు చేనేత రంగం గురించి చెప్పారు. వారు వివిధ దేశాలు తిరుగుతున్నారు, because he has got wonderful education. ఆంగ్ల విద్యను బాగా చదువుకున్న వ్యక్తిగా వారు ఈరోజు ఉన్నారు. He is trying to mesmerize the entire world by his education. ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పిల్లలకు మంచి విద్యను, బోధనను అందించాలి, మంచి అవకాశాలు రావాలనే ఆలోచన మనందరిలో ఉండాలి. బడ్జెట్‌లో విద్యకు కేటాయించిన నిధులతో ఆ గురుకులాలలో ఎక్కువ ఉపాధ్యాయులను నియమించి, వాటికొరకు కొత్త భవనాలను ఇంకా పెంచవలసిన అవసరమున్నది. Definitely, there is scope for you to spend more on education.

ఆరోజు అంబేద్కర్ గారు మాట్లాడుతూ, సాంఘిక అసమానతలన్నీ రూపుమాపి, మనమందరం ఒకే దేశస్థులుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, చైనా ఎలా అభివృద్ధి చెందిందని ఉదాహరణగా చెప్పారు. ఈరోజు చైనాలో వృద్ధిరేటు ఏ విధంగా పెరిగింది, ఏ విధంగా చైనా ఆర్థిక వ్యవస్థగా తయారైంది, అక్కడ ఉన్న పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకుంటున్నారు. ఆ విధంగా మనమెందుకు అభివృద్ధి చేయలేమని వారు అన్నారు. వాస్తవమే కాని చైనాతో మన రాష్ట్రాన్ని పోల్చుకోలేము. China is a country of iron curtain. అక్కడ ఏమౌతుందనేది ప్రజలకు ఒక సమాచారం ఉండదు. They have no freedom like India. అక్కడ కొన్ని ముఖ్య ప్రాంతాలలో మాకు స్వాతంత్ర్యం కావాలని చెప్పిన లక్షలాది మంది విద్యార్థులను ట్యాంకులతో తొక్కి పడేసిన సంఘటన ఆరోజు మనం చైనాలో చూశాం.

మన రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని అంటున్నాం. అక్కడ కోర్టులో కేసులు ఉండవు. అక్కడి దేశాధ్యక్షుడు నేనే శాశ్వతంగా

అధ్యక్షుడిగా ఉంటానని రాజ్యాంగాన్ని మార్చుకున్నారు. So, there is lot of difference between the economies of India and China and Chinese and Indian people. They have a homogeneous society, we have a heterogeneous society. ఆరోజు సమాఖ్య విధానం గురించి మాట్లాడుతూ మన గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా విలువైన ప్రశ్న వేశారు. ఎక్కడో గద్వాల్ జిల్లాలో ఉన్న గట్టు పాఠశాలకు సంబంధించి కేంద్రం ఏమి చేయగలుగుతుందని ప్రశ్నించారు. అవును It was the attitude and thinking of Mr. Modi because he himself was a Chief Minister. ఆయన ఎందుకు ఆ విధంగా చెప్పారంటే, ప్రాథమిక విద్య, పాఠశాల విద్య వరకు రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి. ఉన్నత విద్య కొరకు ఏర్పాటు చేసిన విశ్వ విద్యాలయాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది.

Constituent Assemblyలో మన రాజ్యాంగం రచించే సమయంలో అనేక మంది పెద్దవారు, అనుభవజ్ఞులతోపాటు డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆలోచన విధానంతో ఏకీభవించి, ఏ ఏ విషయాలు రాష్ట్ర జాబితాలో ఉండాలి, ఏ ఏ విషయాలు కేంద్ర జాబితాలో ఉండాలి, ఏ ఏ అంశాలు ఉమ్మడి జాబితాలో ఉండాలి అని నిర్ణయించారు. అది మోదీగారు నిర్ణయించింది కాదు అధ్యక్షా. ఆరోజు అంబేద్కర్ గారి అధ్యక్షతన Constituent Assemblyలో విభిన్నమైన అంశాల గురించి చర్చించి, రూపకల్పన చేయడం జరిగింది. We are for cooperative federalism. 'సబ్ కా సాత్ సబ్ కా వికాస్' అని ఆ రోజు మోదీ గారు చెప్పిన విషయాన్నే ఈ రోజు మీకు చెబుతున్నాను.

అంతకుముందు గౌరవ ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో మాట్లాడినప్పుడు నేను విన్నాను. నేను కూడా ఇప్పుడు చెబుతున్నాను. ఆరోజు యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రణాళిక సంఘం ద్వారా భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు 32 శాతం వాటాలు ఇస్తుంటే, మోదీగారు ఢిల్లీకి వచ్చినప్పుడు నా వాటాను ఎందుకు అడగాలని బాధపడ్డారు. వారు ఈరోజు ప్రధానమంత్రి కాగానే ఆ 32 శాతాన్ని నీతి ఆయోగ్ కార్యక్రమం ద్వారా 42 శాతానికి పెంచడం జరిగింది. ఆ 42 శాతంలో ట్యాక్సులలో రాష్ట్రవాటా మరియు ఇతర లెక్కలోకి నేను వెళ్లడం లేదు. But it is a fact that it was increased during Modi's regime. When we talk about the federal structure and subjects of State, Centre and Concurrent List, the State and Centre both have a common responsibility.

ఈరోజు మీరు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారు. మేము చేస్తున్న కార్యక్రమాలను చూసి మీ కేంద్ర మంత్రులు మెచ్చుకుంటారు గాని మీరు మాత్రం మమ్మల్ని విమర్శిస్తారని చెబుతున్నారు. అధ్యక్షా, మన భారతదేశంలో ఒక సంస్కారమున్నది. ఎవరినైనా ఇంటికి భోజనానికి పిలిస్తే, అన్నం పలుకుతో ఉన్నా, పప్పు నీళ్లతో ఉన్నా, కూరలో ఉప్పు, కారం తక్కువైనా, తిన్న తర్వాత వెళ్లేటప్పుడు అన్నం బాగలేదని చెప్పం అధ్యక్షా, బాగుందనే చెబుతాం. మా కేంద్ర మంత్రులు ఇక్కడికి వచ్చి మిమ్మల్ని మెచ్చుకునే సంస్కారం వాళ్లది, ఇక్కడ విమర్శలు చేసే అధికారం మాది. వాళ్లు మిమ్మల్ని అభినందించినంత మాత్రాన it doesn't become a concrete proof that you are doing a good job. అవును, ఈరోజు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి అనేక కార్యక్రమాలు బాగున్నాయి, ఎవరం వ్యతిరేకించం. కాని ఆ కార్యక్రమాలను ఎంత వేగవంతంగా చేస్తున్నారు? ఏమి చేస్తున్నారు? వాటికొరకు ఎంత ఖర్చు పెడుతున్నారు? అని దానిమీద మాకు విమర్శించే హక్కు ఉండాలి. Opposition is a must in democracy.

ఇదే హౌస్‌లో మనం చూస్తున్నాం. ఈనాడు ఇద్దరు మేజర్ అపోజిషన్ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గార్లు లేరు. వారు ఉండి ఉంటే వారి అనుభవాలతో ఇంకా ఎక్కువ సూచనలు, ఎక్కువ పాయింట్స్ అడిగే వారు, నేను ఒక్కడినే ఉన్నాను కాబట్టి అన్ని సూచనలు రాకపోవచ్చు. ప్రజాస్వామంలో Opposition is very important. విమర్శించే వారు తప్పుడు సలహాలు ఇస్తారనేది కరెక్టు కాదు. We are also criticizing very responsibly. నేను మీకు ముందే చెప్పాను, we are a responsible opposition, national political party, which is ruling in 21 States in this country and also in the Centre. అటువంటి పార్టీ ఈరోజు మిమ్మల్ని విమర్శిస్తే అది సాధారణ విమర్శ కాదు. This criticism is based upon the statistics.

ఈరోజు లక్షకు పైగా ఉద్యోగాలు ఇస్తున్నామని మీరు చెప్పారు. అంతకుముందు నేను మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించినప్పుడు, అక్కడ ఉన్న వారు మాట్లాడుతూ, సార్, మీరు శాసన పరిషత్తులో మాట్లాడేటప్పుడు వాయిస్ రెయిజ్ చేయడం లేదు, అంతకుముందు ఎన్నికల సమయంలో గళం విప్పుతానని పోస్టర్‌లో రాశారు, ఎక్కడ పోయింది మీ గళం?

మాకు ఉద్యోగాలు రావడం లేదు, అసలు మీరు అసెంబ్లీ, కౌన్సిల్‌లో మాట్లాడుతున్నారా? లేదా? అంటే, మేము మాట్లాడుతున్నాంరా భాయ్, మీడియా మిత్రులు ఎక్కువగా చూపించడం లేదు, దానికి నేనేమి చేస్తాను, కావాలంటే ఎవరినైనా అడగమని చెబుతున్నాను, మమ్మల్ని టి.వి.లలో చూపెట్టరు, వార్త పత్రికలలో వేయరు కాబట్టి మీకు తెలియక పోవచ్చు, కానీ మేము మాట్లాడుతున్నాం అని చెప్పడం జరిగింది.

ఆ రోజు లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచింది. ఇక మిగిలిన ఒక సంవత్సరంలోనే మీరు లక్ష ఉద్యోగాలను భర్తీచేయగలరా? డబుల్ బెడ్ రూం అన్నారు అధ్యక్షా. హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికల సమయంలో, you have shown Boiguda Double Bedrooms. అవి చూపెడితే అందరూ నమ్మారు. యాక్షన్ ప్లాన్ ప్రకారం వంద రోజులలో హైదరాబాద్‌ని ఇస్తాంబుల్‌గా చేస్తామని అన్నారు. ఈరోజు హైదరాబాద్ ఎలా ఉంది అధ్యక్షా? ఇది నేను చెప్పింది కాదు, రూలింగ్ పార్టీ సభ్యులే అసెంబ్లీలో రెయిజ్ చేసినటువంటి విషయం. There are potholes on Hyderabad roads. Traffic congestion is there in Hyderabad city.

మూసీ ప్రక్షాళన ఏమైంది? SRDP అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును మీరు తీసుకురావడం జరిగింది. ఏదో రెండు, మూడు పనులు పూర్తి కాగానే, have you changed the entire face of Hyderabad? ఇది నమ్మొచ్చా మనం? ఈరోజు హైదరాబాద్‌ని వారు ఇస్తాంబుల్‌గా చేయలేదు. లండన్, సింగపూర్ దేశాల మాదిరిగా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని అంటున్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసే విషయంలో గాని, ఉద్యోగాల కల్పన విషయంలో గాని, slum free City చేస్తాం అన్నారు. Where is the slum free city? ఈరోజు స్లమ్ ఏరియాలు అదే విధంగా ఉన్నాయి. People are waiting for one lakh double bedroom houses in their constituencies. మాకైతే ఎక్కడా కనపడలేదు. ఇంకా land procurement, land requirement సమస్యలున్నాయి. ఈ ప్రకటన చేసేటప్పుడు ఇటువంటి సమస్యలు వస్తాయని వారికి తెలియదా? Then why have you given hopes to the people? Why have you given a good dream to the people that they are going to have a house?

**శ్రీ టి. భానుప్రసాద రావు(మైకు లేకుండా)ః-** మీరు ఇంకొక ఆరు నెలలు కళ్లు మూసుకుంటే అన్నీ కనిపిస్తాయి.

**శ్రీ ఎన్. రామచంద్ర రావుః-** మేము కళ్లు మూసుకోవడం కాదు సార్, మీరు కళ్లు తెరిచి చూడండి. మాకు సినిమా చూపిస్తున్నారు.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా)ః-** మోదీ గారు ఎంతో ప్రచారం చేసుకుంటున్నారు, అసలు ఎన్ని పాఠశాలలు ఏర్పాటు చేశారు? ఎన్ని కళాశాలలు ఏర్పాటు చేశారు?

**శ్రీ ఎన్. రామచంద్ర రావుః-** అధ్యక్షా, వారు మోదీ గారి కార్యక్రమాల గురించి ఇక్కడ మాట్లాడొద్దు. మేము చేసే కార్యక్రమాల జాబితా గురించి చెబితే సమయం సరిపోదు. కాబట్టి నేను దాని గురించి మాట్లాడను. నా సగం సమయం వారి మీద మాట్లాడాలి, మోదీగారి మీద కాదు. 24 గంటలు విద్యుత్ ఇస్తున్నామన్నారు. Really, it is a revolution in Energy Sector. కాని ఈరోజు మనం ఆలోచించాల్సిన అవసరముంది. Today, India stands third among the highest generators of energy in the world. India's energy production has increased 34% over the last three years and our country now produces more energy than Japan and Russia.

ప్రపంచంలో మనం production of energy లో మూడవ స్థానంలో ఉన్నాం. It is not only Telangana, there are 12 other States which are giving 24 hours power supply and States with energy surplus. రైతులకు 24 గంటలు విద్యుత్ ఇస్తున్నారు అది వేరే విషయం. 24 గంటల విద్యుత్‌ను వారు వాడుతున్నారా? మీరు 24 గంటలు ఇచ్చినా, 9 గంటలు ఇచ్చినా వారికి అవసరమైనంత వరకే వాడుతారు, మొత్తం వాడరు. 24 గంటల విద్యుత్ ఇచ్చి, అసలు రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా చేసినందుకు మేము ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. But, don't forget that there is contribution of Government of India in that and don't forget that there are several other States which are also extending 24 hours power supply. ప్రపంచంలో మన దేశం విద్యుత్పత్తిలో మూడవ స్థానంలో ఉన్న విషయాన్ని మనం గమనించవలసిన అవసరముంది.

ప్రతి దాంట్లో తెలంగాణ నెంబర్-1 అంటున్నారు. Country as a whole is growing fast and as a part of

the Country, Telangana is also growing fast. మోదీగారు చెప్పే వారు, ఒక ఇండియా అభివృద్ధి చెందాలంటే ఎలా అవుతుంది. ముందు రాష్ట్రం అభివృద్ధి చెందాలి. Only when all the States develop, country will develop. ఇటువంటి ఆలోచనతో మా ప్రభుత్వం ఉన్నది. ఈరోజు ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులకు కారణం ఎవరంటే కాంగ్రెస్ ప్రభుత్వమని మీరే చెప్పారు.

మాకు కేంద్రం నుండి సరైన పద్ధతిలో సహాయం రావడం లేదని మీరు ప్రతిసారీ అంటున్నారు. ఇది ఒక సాకు. You have proposed a budget of Rs.1,74,000 crores. ఏదైనా కార్యక్రమం విజయవంతం అయితే అది మీరు చేసినట్లు, విఫలం అయితే మాత్రం కేంద్రం నుండి మాకు సహాయం రాలేదని చెబుతారు. This shows that you are trying to shift the responsibility. మీ తప్పుని మీరు ఒప్పుకోక, వేరే వారి మీద వేసే ఆలోచన సరైనది కాదు. It has to be gone on record that Centre is helping the State in all respects. కేంద్ర ప్రభుత్వం మనం అనుకున్నంత ఇవ్వక పోవచ్చు, కానీ అడగడం మన హక్కు. మీరు అడగండని నేను కూడా చెప్పాను.

3.20 ప. It has to go on record that Centre is helping the State in all respects. ఈ మధ్యకాలంలోనే World Economic Forum వారు "India is a Fifth Richest Country in the world after France." అని చెప్పారు. We are developing, we are not developing కాదు. ఎందుకు ఈ మాట అంటున్నారంటే పదే పదే we are speaking of qualitative changes and qualitative life. If we see, what is qualitative life - తెలంగాణ రాష్ట్రం యొక్క విశేషమైన రైతుల ఆత్మహత్యలు క్వాలిటేటివ్ లైఫా? పిల్లల చదువుకు సంబంధించిన ఉపాధ్యాయులు లేకపోవడం క్వాలిటేటివ్ లైఫా? యూనివర్సిటీలలో బోధించే ఫ్యాకల్టీ లేదు అదా క్వాలిటేటివ్ లైఫా? అది qualitative changes కావు. బాహుబలి సినిమాలో ఎంత గ్రాఫిక్స్ కనపడుతున్నాయో మనం కూడా అటువంటి సినిమా లాగా పచ్చటి పైర్లు, కోనసీమ మొదలగు విషయాలను టీవిలలో చెబుతుంటే ప్రజలు నిజమని నమ్ముతున్నారు. నా కన్నా పెద్ద డైరెక్టర్లు ఉన్నారని బాహుబలి సినిమా డైరెక్టర్ బాధపడుతున్నాడు. What I want to say is that we have to show the reality to the people. Don't try to blame the Central Government for your failures. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో మీరు ఫెయిల్ అయినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు ఇవ్వలేదని, సక్సెస్ సాధిస్తే అది అంతా మా కృషి వల్లే జరిగిందని చెబుతున్నారు. ఇది 'నాచ్ న ఆవే ఆంగన్ తేడా' (నాట్యం చేయడం రాక వేదిక తేడాగా ఉంది) అన్న సామెతలాగా ఉంది.

హ్యాండ్లూమ్ రంగం గురించి చెప్పినప్పుడు నేను కూడా దానిని ప్రశంసిస్తున్నాను. అదే విధంగా కళ్యాణ లక్ష్మీ పథకంను స్వాగతిస్తాను. దీని గురించి చెప్పేటప్పుడు కొద్దిగా సామాజిక కోణంలో ఆలోచించాలి. మనం ఆ పథకం క్రింద ఒక లక్ష రూపాయలు ఇస్తున్నాము. ఈరోజు ఒక పేదవాడు కూడా పెండ్లి చేయాలంటే అతనికి competitive expenditure అవుతుంది. ఎందుకంటే, అతడు ఒక హాల్ బుక్ చెయ్యాలి, 100 మందికి పైగా భోజనాలు పెట్టాలి. ఏమీ లేకపోయినా ఎందుకు ఇలా చేస్తున్నావంటే పక్కన వాడు చేస్తున్నాడు కాదా! నేను కూడా చెయ్యాలి అనే ఉద్దేశ్యంతో తనకు ఉన్నా లేకపోయినా చేస్తున్నాడు. ఈనాడు మన రాష్ట్రంలో ఎక్కువగా ఖర్చు పెట్టేది పెండ్లికి మాత్రమే. బీదవాడు కూడా అదే లెవల్లో మ్యారేజ్ చెయ్యాలని ఆలోచిస్తున్నారు. ఆనాడు ఇందిరాగాంధీ గారు గెస్ట్ కంట్రోల్ యాక్ట్‌ను పెట్టారు. దీని ప్రకారం 50 కంటే ఎక్కువ మందికి భోజనాలు పెట్టాలంటే కలెక్టర్ దగ్గర అనుమతి తీసుకోవాలి. Today, perhaps that would be a relevant Act for us. మధ్యప్రదేశ్ లాడ్లీ లక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టారు. దీనిలో ఆడపిల్ల పుట్టగానే ఆమె పేరు మీద రూ. 1,00,000లు డిపాజిట్ చేస్తారు. తాను మేజర్ అవ్వగానే వడ్డీతో సహా చెల్లించడం జరుగుతుంది. ఆ పథకం, ఈ పథకం రెండూ బాగున్నాయి. ఉదారమైన హృదయం ఉంటేనే రూ. 1,00,000లు ఇవ్వగలుగుతారు. నిజంగా ఈరోజు మీరు లక్ష రూపాయలు ఇచ్చినా కూడా రేపు పిల్ల పెండ్లికి లక్ష రూపాయలు వచ్చాయి కదా అని ఇంకా అప్పు తెచ్చి ఖర్చు పెడతారు. మనం ఇచ్చిన డబ్బులను సద్వినియోగం అయ్యే విధంగా ఏదన్నా మానిటరింగ్ అథారిటీ, రెవెన్యూ అథారిటీ ద్వారా కంట్రోల్ పెడితే బాగుంటుందనేది నా సలహా, సూచన అధ్యక్షా.

ఈనాడు ముస్లిం రిజర్వేషన్స్ మీద పార్లమెంట్‌లో గొడవ చేస్తున్నారు. సైద్ధాంతిక పరంగా కానివ్వండి, పార్టీ పరంగా కానివ్వండి we are against reservations on religious lines. మోదీ గారు కూడా గుజరాత్ ఎన్నికల్లో చెప్పారు.

Supreme Court has imposed a cap of 50% on reservations and we cannot give more than 50%. అది తెలిసిన తరువాత కూడా మీరు 68 శాతం అడుగుతున్నారు. రాజస్థాన్‌లో కూడా ఇది ఫెయిల్ అయ్యింది, అది కూడా కోర్టుకు వెళ్లింది. So we don't want to make an experiment like that. తమిళనాడు, మహారాష్ట్రలలో ఈ కేసులు కోర్టులో ఉన్నాయి. Every reservation issue is in the Court. కాబట్టే కోర్టులలో ఉన్న తరువాత as an appeasement policy, రిజర్వేషన్స్‌ను మత ఆధారంగా తీసుకొస్తే నష్టం జరిగేది ఎవరికి అధ్యక్షా? రాష్ట్రానికి రిజర్వేషన్ కల్పించే అధికారం ఇచ్చినా కూడా ఎవరికి అన్యాయం జరిగిందంటే అసలైన బీసీలకు, పొలిటికల్ రిజర్వేషన్ జరుగుతుంది. Reservation is for education and employment. But, you are giving that reservation even to the political side. ఈరోజు పొలిటికల్ రిజర్వేషన్ లేదు, కాని on political reservations కూడా మీరు ఇస్తున్నారు. ఈనాడు రిజర్వేషన్ అసలైన బీసీలకు రాకుండా ఇతర పార్టీ వారు అక్కడ గెలిచి ఆ బీసీ సీటు వారు తీసుకుంటున్నారు. కాబట్టి జరుగుతున్న అన్యాయం ఎవరికి? Are we here to give reservations only keeping in view the elections? ఎన్నికలు దగ్గర పడుతుంటే రకరకాల తాయిలాలు, కులాలకు చెందిన భవనాలు మొదలైనవి చెప్పుకుంటూ పోతే ఈనాడు ఏ విధమైన సంకేతాన్ని మనం సమాజానికి ఇస్తున్నాం? కేసులు కోర్టులలో ఉన్నాయి. సభ్యులు డి. రాజేశ్వర్ రావుగారు లేరు ఇప్పుడు. క్రిష్టియన్ భవన్ నిర్మాణం ప్రారంభించగానే లిటిగేషన్ ప్రారంభమైనది. నేను అనేదేమంటే మీరు ఇవ్వండి, కానీ మీరు ఏదైతే ఖర్చు పెడుతున్నారో దానిపై you should be very judicious. There should be a judicious expenditure. You cannot spend on so many unproductive things. అది నేను అనేది. ఎంత అయితే non-productive thingsకి ఖర్చు పెడుతున్నారో అంత productive thingsకి కూడా పెట్టండి. You create more jobs and create more employment opportunities. Give jobs to the youngsters in the State. Give lands to Dalit families. ఇటువంటి అంశాలన్నింటిని కూడా ఆలోచించాలి.

మెజార్టీ రూలింగ్ పార్టీది కాబట్టి, నేను oppose చేసినా, ఎవరు oppose చేసినా అప్రాప్రియేషన్ బిల్లు పాసు అవుతుంది. నేను పెద్దగా చేయవలసిన అవసరం లేదు, because you have majority. అప్రాప్రియేషన్ బిల్లు పై మాట్లాడుతూ ప్రభుత్వంలోని కొన్ని లోపాలపై నేను పాజిటివ్‌గానే విమర్శలు చేశాను. గౌరవ ముఖ్యమంత్రిగారంటే నాకు చాలా గౌరవం. ఎందుకంటే వారు ఉద్యమాన్ని 14 సంవత్సరాలు నడిపించారు. ఇది చిన్న విషయం కాదు. We are living in a country which we are proud of. This country was invaded by Mr. Alexander in 320 BC. Siliceous has been ruling this country through him. After Alexander went away, this country was ruled by several foreigners. Moghals came, Persians came, Italians came, Portuguese came, English people came and French people came. అందరూ వచ్చి ఈ దేశాన్ని పరిపాలించారు. What they could not destroy was the unity of this country, the culture of this country and the ethos of this country for which we are great. Let us not break this country by dividing this country by putting again the poison of divisive politics of South and North. ఈరోజు సౌత్, నార్త్, వెస్ట్, ఈస్ట్ గురించి మాట్లాడుతున్నాం. ప్రధానమంత్రిగారు వెస్ట్ ఇండియా నుండి వచ్చారు. సౌత్ నుండి శ్రీ పి.వి.నరసింహారావుగారు మరియు శ్రీ దేవగౌడ్‌గారు చాలా మంది నాయకులు వచ్చారు. We are proud that we live in a country with so many different languages, different castes, different regions and religions and let us be proud of it and let us ensure that it is not disturbed. There are certain States, not our State, who are trying to bring the South-North divide. Let us not fall in their trap. థర్డ్ ఫ్రంట్ అని ఏదేదో చెబుతున్నారు. దానికి ముందు మీ టెంట్‌ను జాగ్రత్తగా చూసుకొమ్మని చెబుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):–** అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శాసన మండలి ఆనవాయితీ ప్రకారం ముందు ప్రతిపక్షాల వారు మాట్లాడుతారు. తరువాత ట్రెజరీ బెంచ్‌కు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వడంలో భాగంగా మీరు నాకీ అవకాశం ఇచ్చారు. మిత్రులు తెలంగాణ రాష్ట్రంలో పథకాలు బాగా అమలు జరుగుతున్నాయని చెబుతూనే కొన్ని సత్యదూరమైన మాటలు కూడా ఎక్కువగా మాట్లాడారు.

ప్రభుత్వం తరఫున మా మంత్రిగారు సమాధానం చెప్పుకుంటారు.

గత 2014 - 18 వరకు నాలుగు బడ్జెట్‌లను సమర్పించడం జరిగింది. తరువాత ఓట్ ఆన్ అకౌంట్ వస్తుంది. ప్రతి బడ్జెట్ నుండి తరువాత బడ్జెట్‌ను చూసుకున్నట్లైతే అందరికీ తెలిసేటట్లుగా క్లియర్‌గా ఉంది. బడ్జెట్‌లో ప్లాన్, నాన్ ప్లాన్, క్యాపిటల్ మొదలగు విషయాలు చాలా మందికి అర్థం కావు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక రాజకీయ నాయకుడే కాదు, ఆయనలో ఒక వ్యవసాయదారుడు, ఒక ఆర్థిక నిపుణుడు, ఒక సామాజిక వేత్త, ఒక సైంటిస్ట్ ఉన్నాడు. ఏ విషయం మీద మాట్లాడుతున్నా ఆ విషయం గురించి లోతైన అవగాహన తెచ్చుకొని తరువాత మిగతా వారందరికీ చెప్పడం జరుగుతుంది. అసలు బడ్జెట్‌ను ఏ విధంగా రూపొందించాలనేది మా MLA, MLC, మంత్రులకు అందరికీ కూడా మా ముఖ్యమంత్రిగారు ఆర్థిక శాస్త్రం అంటే ఏమిటి? బడ్జెట్ అంటే ఏమిటి? అనే దాని మీద నాగర్జున సాగర్‌లో క్లాసులు కూడా తీసుకున్నారు. పెట్టిన క్రమంలో కూడా వచ్చే ఆర్థిక నిపుణులకు చెప్పారు. నువ్వు రైటిస్ట్‌ల యొక్క ఆలోచన కాని, లెఫ్టిస్టుల ఆలోచన కాదు అసలు బడ్జెట్ అంటే ఏమిటి, బడ్జెట్‌ను ఎట్లా కూర్పు చేస్తారు, బడ్జెట్‌కు ప్రజలతో ఏ విధమైన సంబంధాలు ఉంటాయనే విషయాలను వివరించారు. ఇంతకు ముందు అమర్త్యసేన్ బడ్జెట్‌ను మన్మోహన్ సింగ్ ఫాలో అవుతే ఇప్పుడు ఉన్న వేరే ఆర్థిక నిపుణులను బీజేపి ప్రభుత్వం వారు ఫాలో అవుతారు. అంటే రకరకాల వాదనలు ఈ economicsలో ఉంటాయి. మాకు అది కాదు కావలసింది. బడ్జెట్ ప్రజలకు అర్థం అయ్యేటట్లు చెప్పాలనే ఉద్దేశ్యంతో మొట్టమొదటి సారి నాలుగు సార్లు బడ్జెట్ రూపొందించడంలో మా ఆర్థిక మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి నాయకత్వంలో మొత్తం యంత్రాంగం పని చేస్తున్న తీరును చూస్తుంటే చాలా చక్కగా ప్లాన్, నాన్ ప్లాన్‌ను కూడా ప్రజలకు అర్థం అయ్యే విధంగా, ఉపయోగపడే విధంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ని ప్రభుత్వం రూపొందించింది అని చెప్పవచ్చు. ఏ రాష్ట్ర బడ్జెట్ కూడా ఇంత క్లారిటీ ఉండదు.

విద్యా రంగం విషయానికి వస్తే దీనిలో School Education, Higher Education ఉన్నాయి. స్కూల్ ఎడ్యుకేషన్‌లో 2014వ సంవత్సరానికి ముందు పరిస్థితి ఏమిటి? ఇప్పటి పరిస్థితి ఏమిటి అనే విషయాలను చూసుకోవాలి. గతంలో ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల హాజరు శాతం తగ్గి, ప్రైవేటు పాఠశాలలో హాజరు శాతం పెరిగిన పరిస్థితులు, ప్రతి పాఠశాలకు టాయిలెట్స్ లేక బాలికలు చాలా ఇబ్బందులు పడ్డ పరిస్థితులు ఉన్నాయి. మంచినీటిని కూడా ఇంటి దగ్గర నుండే తీసుకెళ్లే పరిస్థితి ఉండేది. చాలా పాఠశాలల్లో ప్రహరి గోడ కూడా లేదు. కనీస మౌలిక సదుపాయాలు లేని పరిస్థితులు ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా వాటికి నిధులు కేటాయించుకుంటూ, ప్రతి పాఠశాలలో 75 శాతం కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలనే విధంగా నిధులను కేటాయించడం జరిగింది. దాని ఫలితాలు గ్రామీణ ప్రాంతాల్లో మరియు ఇతర ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల మీద విశ్వాసం కలిగి 50 శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారు. మొత్తం విద్యార్థులు 52 లక్షల మంది ఉంటే దాదాపు 26 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు.

ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, యూనివర్సిటీస్‌ల పరిస్థితులు 2014వ సంవత్సరానికి ముందు చూసినట్లైతే ప్రభుత్వాల పేర్లు చెప్పను కాని, గత పది సంవత్సరాల కాలంలో అనేక రకాల జీ.ఓ.లు ఇచ్చారు. భూములు, భవనాలు, నిధులను మాత్రం కేటాయించలేదు. ఆ ప్రాంతంలో ఇస్తున్నాము కనుక ఈ ప్రాంతానికి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఒక్క ప్రభుత్వ జూనియర్ కాలేజీకి, డిగ్రీ కాలేజీకి, పాలిటెక్నిక్ కాలేజీకి కాని భూములు, భవనాలు ఇచ్చి నిధులను మాత్రం కేటాయించలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత ప్రభుత్వాలు ఇచ్చిన జీ. ఓ.లకు అనుగుణంగా భూములను తీసుకొని భవనాలను కట్టడం తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రారంభమైనది.

గతంలో పాఠశాలల్లో, కళాశాలలో ఉపాధ్యాయులు, లెక్చరర్స్ కూడా లేని పరిస్థితిల్లో కొంత మందిని గంటల ప్రకారం, మరి కొంత మందిని తాత్కాలిక పద్ధతిలో, మరికొంత మందిని అడ్‌హాక్, ఔట్ సోర్సింగ్ వివిధ పద్ధతిలో తీసుకోవడం జరిగింది. కాంట్రాక్ట్ పద్ధతిలో జీతాలు తక్కువగా ఉండి ఇబ్బందులు పడుతున్నారని గౌరవ ముఖ్యమంత్రిగారు 2014వ సంవత్సరంలో ఎలక్షన్‌కి వెళ్లే ముందు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న వారినందరిని శాశ్వత ఉద్యోగులుగాచేస్తానని చెప్పడం జరిగింది. చెప్పిన విధంగా జీ. ఓ. 16, 14 తీసుకొచ్చి దాని ప్రకారం ఖచ్చితంగా పర్మినెంట్ చేస్తామని చెబితే వీటన్నింటిని వ్యతిరేకించింది ఎవరు అధ్యక్షా? ఈనాటి ప్రతిపక్షాల వారే అధ్యక్షా. కాంగ్రెస్ పార్టీ కావచ్చు, బీజేపీ కావచ్చు, దానికి

సంబంధించిన అనుబంధ వ్యక్తులు, సంస్థలు వారే కోర్టులకు వెళ్లింది వారే.

ఇంటర్మీడియట్ కళాశాల కాంట్రాక్ట్ లెక్చరర్స్, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్ట్ లెక్చరర్స్, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్స్, డిగ్రీ కళాశాలలో ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్స్ వీరందరికి కూడా ఆనాడు 13,000, 14,000, 15,000 జీతాలు ఇస్తే వీరందరికీ కూడా మొదటి సారి వారందరికీ 19,000, 20,000 పెంచి, రెండవ సారి దానిని కోర్టులో స్టే ఇవ్వడం వల్ల మొత్తం కూడా ఈ యొక్క సంఘాల పేరు మీద అనేక పార్టీలు ఆడుతున్న నాటకంలో వారందరూ బలికాకూడదని చెప్పి 37,000, 42,000లకు జీతాలు పెంచింది ఈ ప్రభుత్వం కాదా అధ్యక్షా? ఆ వ్యవస్థను రూపొందించింది గత ప్రభుత్వాలు. వాటిని సెట్‌రైట్ చేద్దామంటే అడ్డుకుంటున్నది ప్రతిపక్షాలు. అయినా కూడా పని చేస్తున్న లెక్చరర్స్‌కు అన్యాయం జరగకూడదని వారికి జీతాలు పెంచి ఆ వ్యవస్థను బాగు చేయడానికి పూనుకున్నది ఈ నాలుగు సంవత్సరాలలో ఈ ప్రభుత్వం కాదా అధ్యక్షా?

అంతేకాకుండా యూనివర్సిటీలన్నింటికి కూడా 1969 ఒక సారి గుర్తుచేసుకోండి. 1969-71 వరకు ఆ రోజు టిఆర్ఎస్ పార్టీ లేదు. తెలంగాణ రాలేదు. కానీ 1971 తరువాత వచ్చిన అనేక నోటిఫికేషన్లలో ఉస్మానియా యూనివర్సిటీలో చదివిన వారు అర్హులు కారని వచ్చింది వాస్తవమా? కాదా? దానికి కారణం ఎవరూ? ఎప్పుడైనా ఉద్యమాలు, పోరాటాలు జరుగుతున్నప్పుడు చాలా విద్యాసంస్థలు, యూనివర్సిటీలు చాలా డిస్టర్బ్ అవుతాయి. ఆ సందర్భంలో కూడా జస్టిస్. పింగళి జగన్‌మోహన్ రెడ్డి గారిని తీసుకొచ్చిన తరువాతనే 1986-87 వరకు అకడమిక్ సంవత్సరం కూడా సెట్ కాలేదు. కాబట్టి ఆ రోజు ఉన్న నేపథ్యంలో ఆ రోజున ఉన్న యూనివర్సిటీలను బాగుచేసుకోవడానికి కూడా 15 సంవత్సరాలల్లో కూడా సెట్ కాలేదు. సభ్యులు శ్రీ రామ చంద్రరావుతోపాటు ఇక్కడ ఉన్న చాలా మంది అదే యూనివర్సిటీలో చదువుకున్నాము. మేము జాయిన్ అయినప్పటి పరిస్థితి, ఆ తరువాత పరిస్థితి చూసుకున్నట్లైతే ఆనాడు రాజకీయాలన్ని కూడా సిద్ధాంత పరంగానే ఉండేవి.

ఈనాడు యూనివర్సిటీలను బాగుచేసుకోవడానికి కూడా రూ. 400 కోట్లు కేటాయించుకొని, ఒక యూనివర్సిటీ సెంచరీ సెలబ్రేషన్ సందర్భంగా వారు దాదాపు రూ.40 కోట్లు అడిగితే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కేసిఆర్‌గారు రూ.100 కోట్లు కేటాయించారు అధ్యక్షా. ఈ ప్రభుత్వానికి సంబంధం ఉన్నంత వరకు వాటి అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం. ఇండియన్ కాంగ్రెస్ లాంటిది ఈరోజు ప్రభుత్వానికి సంబంధం లేదు. యూనివర్సిటీ అటానమస్ బాడీగా పని చేస్తుంది. కలకత్తా బేస్డ్ వేరే ఆర్గనైజేషన్ ఉంటుంది. వారికి వారికి మధ్య జరుగుతున్న కమ్యూనికేషన్ గ్యాప్ తప్ప ప్రభుత్వానికి ఏనాడు సమాచారం ఉండదు. కాబట్టి ఇండియన్ కాంగ్రెస్ సైన్స్ అయినా ఇంకొక ప్రోగ్రామ్ అయినా, కాన్ఫరెన్స్‌లు అయినా వారు కేవలం రక్షణ కోసం మనల్ని అడుగుతారు తప్ప ఎక్కడ కూడా ఏం అడగరు. కాబట్టి ప్రభుత్వం అది స్కూల్ ఎడ్యుకేషన్ అయినా, రెసిడెన్షియల్ విద్యా విధానమైనా, లేకపోతే హైయ్యర్ ఎడ్యుకేషన్‌లో కూడా ఈ నాలుగు సంవత్సరాలలో వచ్చిన మార్పు అనేది నేను కూడా ఒక విద్యా వేత్తగా, అందులో చదువుకున్న వానిగా, ఇనిస్టిట్యూషన్స్ నడుపుతున్న వానిగా ఇంత ప్రోగ్రెస్ అనేది గవర్నమెంట్ విద్యా విధానంలో ఎప్పుడూ లేదు. తప్పని సరి పరిస్థితిలో కులాలకు స్కూల్స్‌ను పెట్టవలసి వచ్చింది. ఎందుకంటే ఆ కులాల నుండి పోటీ పడి రిజర్వేషన్స్ ఉన్నా అందరూ రావడం లేదు కాబట్టి, వారికి ఇంకా కావలసినవి అందడం లేదు కాబట్టి, అందులో ఉన్న అణగారిన వర్గాల నుండి ప్రతి ఒక్కరూ కూడా విద్యాలయాలకు రావాలని ఉద్దేశ్యంతోనే అది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వారికి విద్య అందాలనే ఉద్దేశ్యంతోనే పెట్టింది తప్ప డివిజన్ కోసమో ఇంకొక దాని కోసమో కాదు. ఈనాడు లక్ష రూపాయలు ఒక్కొక్క విద్యార్థి మీద ఖర్చు పెడుతూ మంచి విద్యను అందించడం జరుగుతుంది.

అదే విధంగా వ్యవసాయ రంగానికి వస్తే 2014వ సంవత్సరానికి ముందు రైతుల ఆత్మహత్యలు ఉండేవి. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే అందరం కూడా చాలా బాధపడ్డాం. తెలంగాణ వచ్చింది అనగానే జూన్ 2న మంత్రి వర్గం ప్రమాణం చేస్తే జూన్ 3, 4 వ తేదీలలో ప్రతిపక్షాలు చాలా అసహనంతో ధర్నాలు చేశారు.

**4.00 సా.** ఆరు నెలల్లో కరెంటు ఇస్తామని చెబితే ఆ నాడు వెక్కిరించారు. కాని చెప్పిన ప్రకారం నాణ్యమైన కరెంటును నిరంతరాయంగా అందజేస్తున్నాము. అదే విధంగా మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగు చేసుకున్నది నిజం కాదా? చెరువులలో జల ఊటలు పెంచుకున్నది నిజం కాదా? అలాగే తెలంగాణలో ఉన్న మొత్తం 24 లక్షల బోర్లు ఆగకుండా నడవాలని చెప్పి, మొదట 9 గంటలు, ఆ తరువాత 24 గంటల

ఉచిత కరెంటు ఇవ్వడం నిజం కాదా? అనేక రాష్ట్రాల్లో కరెంటు ఇస్తుండొచ్చు. 24 గంటలు కొన్ని రాష్ట్రాల్లో ఇస్తుండొచ్చు. కాని వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఒక్కటే. అలాగే రైతు ఆత్మహత్యల గురించి చెప్పాలంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకున్న అనేక సంక్షేమ కార్యక్రమాల వల్ల, కరెంటుగాని, విత్తనాలు సకాలంలో అందజేయడం వల్ల గాని మన రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు తగ్గినట్లు నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో 2016వ సంవత్సరానికి సంబంధించిన ఒక నివేదిక ఆధారంగా, 12 మంది ఎం.పి.లు అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ రాధా మోహన్ సింగ్‌గారు మాట్లాడుతూ- మొత్తం మీద భారతదేశంలో ఉన్న పరిస్థితుల గురించి చెబుతూ మహారాష్ట్రలో 2015లో 1491 రైతుల ఆత్మహత్యలు జరగ్గా, తరువాత సంవత్సరంలో అవి 3661కి పెరిగినాయి. కర్నాటకలో 1569 ఉంటే, అవి తరువాత సంవత్సరంలో 2079కి పెరిగాయి. మధ్య ప్రదేశ్‌లో 1290 ఉంటే, 1321కి పెరిగాయి. కాని మన తెలంగాణలో మాత్రం 2015లో 1400 మంది రైతులుగాని, వ్యవసాయ కూలీలు గాని ఆత్మహత్యలు చేసుకుంటే, అది 645కి తగ్గింది. భారతదేశంలో మొత్తం ఏడు రాష్ట్రాలకు సంబంధించి ఫిగర్స్ ఇస్తే, అత్యంత ఎక్కువగా రైతుల ఆత్మహత్యలు తగ్గిన రాష్ట్రం మన తెలంగాణలో మాత్రమే. 53.9 శాతానికి తగ్గించినామంటే ఖచ్చితంగా అది ఈ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యల వల్లనే అని మనవి చేసుకుంటున్నాను.

నిన్ననే మోడీ ప్రభుత్వం మీద రాబర్ట్ అనే ఒక పాత్రికేయుడు న్యూయార్క్ టైమ్స్‌లో ఒక ఆర్టికల్ రాస్తూ- గత ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ మరియు ప్రస్తుత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీలను కంపేర్ చేస్తూ చెప్పాడు - మోడీ అందరి మీద ఒత్తిడి చేయడం వల్ల, నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రెస్‌ను గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల ఈ రోజు అనేక విషయాలు బయటకు రావడం లేదు, ఎవరూ మాట్లాడలేకపోతున్నారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం నాలుగు, నాలుగున్నర లక్షల ఉద్యోగాలు క్రియేట్ చేస్తే, పది కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతున్న మోడీ గత నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క ఉద్యోగం కూడా క్రియేట్ చెయ్యలేకపోయాడని చెప్పి, పెద్ద ఆర్టికల్ న్యూయార్క్ టైమ్స్‌లో వెలువడింది.

అదొక్కటే కాకుండా, ఆర్థిక రంగం కూడా ఏ విధంగా కుదేలయింది, జిఎస్టీ మరియు డీమానిటైజేషన్ వల్ల భారత ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా వెనుకబడింది అనే విషయం గురించి కూడా ఆ ఆర్టికల్‌లో రాయడం జరిగింది.

దీన్ని బట్టి చూస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల కాలంలో చాలా అద్భుతంగా పనులు చేసిందని తెలియజేసుకుంటున్నాను. ఈ బడ్జెటులో కూడా వ్యవసాయం, ఇరిగేషన్ వంటి కీలక రంగాలకు చాలా అద్భుతరీతిలో కేటాయింపులు జరిపారు. దీనికి మద్దతు ఇస్తూ, మీరు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు. జై తెలంగాణ.

SYED AMINUL HASAN JAFRI (LOCAL BODIES - HYDERABAD):-

جناب سید امین الحسن جعفری(Janab Syed Aminul Hasan Jafri): چیرمین صاحب! آپ نے مجھے دو تصرف بل پر بات کرنے کا موقع دیا ہے۔اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں اور ساتھ ہی ساتھ چند چیزیں بھی کہنا چاہتا ہوں اور ایوان کی توجہ چاہتا ہوں۔ پہلا ریاستی بجٹ کافی رقم کے ساتھ ایک پراجیکٹ اسراف کے ساتھ پیش کیا جاتا ہے۔اس کے بعد ذیلی تخمینہ لایا جارہا ہے۔ذیلی تخمینے پہلے بھی آتے تھے مگر یہ مطالبات میں کچھ کم و بیش اختصاص میں ہے تو اس کو پُر کرنے کے لئے ذیلی تخمینہ لایا کرتے تھے۔تلنگانہ حکومت' فینانس منسٹر صاحب 2017-18 کا بجٹ پیش کیا تھا۔اس کا بجٹ size expenditure prjected جو تھا 1,49,646 کروڑ روپئے تھا۔اس کے بعد ذیلی تخمینہ جو لایا گیا وہ 29,576 کروڑ روپئے ہے۔آپ اگر یہ دو اعداد کو شامل کئے تو یہ 1,76,222 کروڑ روپئے ہوگا اور آپ ذیلی تخمینہ لارہے ہیں آپ نے جو بجٹ پیش کیا۔اس بجٹ میں آپ نے revised estimate میں 7,140 کروڑ روپئے reduce کئے ہیں۔ایک جگہ پر نظر ثانی شدہ تخمینہ میں کچھ ڈپارٹمنٹ کے لئے کم کرتے ہیں۔اس میں کم خرچ ہوتا ہے ایسا بتایا جاتا ہے پھر subsequently ذیلی تخمینہ بناتے ہیں۔اس مالی و مالیاتی انتظامیہ کے معاملہ میں تحقیق کیجئے۔اور آپ دیکھئے کہ ذیلی تخمینہ جو پوچھ رہے ہیں اس میں پھر کتنا expenditure ہوتا ہے ۔ پچھلے 4 سال کے اعداد شمار اگر دیکھیں تو پتہ چل رہا ہے کہ آپ جو بجٹ پیش کررہے ہیں اس کے بعد ذیلی تخمینہ پیش کئے جارہے ہیں۔ پہلا جو بجٹ پیش کیا جارہے اس میں expenditure نہیں ہورہا ہے۔یعنی آپ اُتنا خرچ نہیں کرپارہے ہیں۔ایک سے دو مرتبہ CAG کے observations یہ تھے کہ جب آپ بجٹ کو خرچ نہیں کرپارہے ہیں تو CAG کا احساس تھا کہ یہ Supplementary Estimate infructuous ہے۔اس سے ہٹ کر یہ ہے کہ ریاست میں بجٹ کے جو نشانے ہیں وہ اسراف اور ریونیو کے ہیں اسکے meet نہ ہونے کی وجہ یہ ہے کہ Central transfers ہورہے ہیں۔سنٹرل گورنمنٹ دو طریقے سے ریاستی حکومت کو مالیہ دیتی ہے۔مرکزی محاصل میں جو ریاستی حکومت کا share رہتا ہے اس کا devolution کرکے اور دوسرا Grant-in-Aid دیتی ہے اور یہ منصوبہ جاتی وغیر منصوبہ جاتی دونوں کے لئے بھی دیتی ہے۔سنٹرل گورنمنٹ کے ایک ہمارے بی جے پی کے دوست بتائے ہیں کہ 14th Finance Commission کو ہم implement کئے تو اس سے 42% ریاست کا share بڑھا۔ 14th Finance Commission UPA Government appoint کی تھی' صاحب Central Finance Commission کے جو recommendation رہتے ہیں اسکو ہر حکومت in toto accept کرتی ہے۔پچھلی حکومت کا appoint کردہ Finance Commission تھا۔اس کی سفارشات کو آپ عمل کررہے ہیں تو ایسے

میں اس پر آپ 100% credit نہیں لے سکتے ہیں۔ اور دوسری چیز یہ ہے، آپ نے ایک جگہ پر 42% share میں اضافہ کیا ہے۔ دوسری جگہوں پر سنٹرل کے چند ایک اسکیمس مکمل طور پر scrap کر دئے گئے اور تھوڑے سے سنٹرل اسکیمس میں مرکزی شراکرداری میں تخفیف اور ریاست کے share میں اضافہ کیا گیا۔ اور تھوڑے اسکیمس میں پورے کا پورا سنٹرل اسکیمس کا financial burden ریاستی حکومت پر ڈال دیا گیا۔ ایک طرف پیسہ بڑھایا گیا اور دوسری طرف چھین لیا جا رہا ہے۔ ایک ہاتھ سے دیتے ہیں اور دوسرے ہاتھ سے چھین لیتے ہیں۔ اس روش پر سنٹرل گورنمنٹ پچھلے 4 سال سے عمل کر رہی ہے۔ اس سے یہ ہو رہا ہے صاحب، کہ (میرے پاس figures موجود ہیں مگر وقت کی کمی کی وجہ سے آپ کو میں صرف Grant-in-Aid کے بارے میں ہی بتاؤں گا) جو Grant-in-Aid ریاستی بجٹ میں بتایا اور اس کے بعد جو دیا جا رہا ہے 4 سال میں مرکز کی محصول شراکت داری 53,533 کروڑ روپے تھی مگر اس میں سے 51,836 کروڑ روپے یعنی 97% دیے گئے۔ کیوں کہ وہ devolution میں تخفیف نہیں کر سکتے۔ ریاست کی آبادی کے حساب سے فینانس کمیشن جو کرتا ہے اس کی بنیاد پر جتنا حصہ ریاست کو دینا ہے اس کو کم نہیں کیا جا سکتا۔ اس میں کچھ کمی نہیں ہوئی ہے۔ مگر جو Grant-in-aid ٹی آر ایس گورنمنٹ نے 4 بار کے بجٹ میں present کیا ہے، اس میں 75,536 کروڑ روپے assume کئے تھے project کئے تھے یہ سنٹرل سے Grant-in-aid کے ذریعہ آئیں گے لیکن اس میں آپ کو صرف 33,124 کروڑ روپے ہی آئے ہیں۔ تو یہ 44% ہی ہے۔ اگر 44% آیا ہے تو آپ کو 56% کی کمی ہے۔ اس کی وجہ سے ریاستی حکومت کا خرچ کم ہوتے جا رہا ہے اور اس کے ساتھ ساتھ اور ایک، دو چیز بتاؤں گا کہ سنٹرل سے جو کمی و بیشی ہو رہی ہے، GST کے introduction سے ریاست کے عوام پر مالیاتی بوجھ بڑھ رہا ہے تو میں چند اعداد و شمار بتانا چاہوں گا صاحب، GST کے روشناس کروانے سے پہلے محصول اشیائے ضروریہ و خدمات تو 36,639 کروڑ روپے تھے۔ اس میں اضافی قدر ٹیکس کی حصہ داری 34,235 کروڑ روپے تھا اور 2,404 کروڑ روپے سروس ٹیکس تھا 2017-18 کے 47,936 کروڑ روپے تخمینہ نظر ثانی میں تقریباً 14 کروڑ روپے سے زیادہ کا اضافہ ہوا ہے۔ اور اس میں 30,336 کروڑ روپے اضافی قدر ٹیکس سے آئے ہیں۔ 763 کروڑ روپے مرکزی محاصل اور 16,837 کروڑ روپے GST کے ہوئے، دوسری چیز محاصل اشیائے خدمات کے روشناس کروانے کے بعد ریاستی حکومت دو اشیائے ماتحاج یعنی پٹرولیم مصنوعات اور شراب پر جو VAT continue کر رہی ہے اس کو دوسری ریاستیں بھی continue کر رہی ہیں۔ یہ دو اشیائے ماتحاج پر بھی آئندہ سال حصول اضافی قدر 25,942 کروڑ روپے ہوں گے۔ حکومت نے یہ فہرست دی ہے۔ اس میں liquor سے 10,129 کروڑ روپے اور پٹرولیم مصنوعات سے تقریباً 14,000 کروڑ روپے آئیں گے۔ تو پچھلی حکومت میں پٹرولیم مصنوعات میں یہ رہتا تھا کہ ڈیزل اور پٹرول کی قیمتوں میں اونچ و نیچ fortnight یا ایک ماہ میں ہوا کرتا تھا۔ یومیہ اساس پر پٹرول و ڈیزل کی قیمتوں کے لزوم سے اس کی قیمتیں 15% to 20% بڑھ گئی ہیں۔ یہ پورا بوجھ سنٹرل گورنمنٹ اپنی طرف سے لا رہی ہے اور محاصل اشیائے خدمات کے روشناس کرانے کے بعد آپ کو اور زیادہ بوجھ عائد ہوگیا ہے۔ محاصل اشیائے خدمات کے introduction کے بعد 60% یہ facts and figures پورے ہیں۔ دوسری بات یہ کہنا چاہوں گا صاحب کہ ڈبل بیڈروم ہاوزنگ اسکیم کی ضرورت جی ایچ ایم سی علاقے میں زیادہ ہے کیوں کہ ریاست کے دوسرے علاقوں میں پچھلی حکومت یعنی متحدہ ریاست آندھراپردیش میں "Indiramma Housing Scheme" کے 3 phases take up کئے گئے تھے اس میں 80% to 90% کمزور طبقات کو فراہم کیے وہ یہاں پر ڈبل بیڈروم ہاوزنگ اسکیم دونوں شہروں حیدرآباد و سکندرآباد میں اس کی ضرورت ہے۔ جی ایچ ایم سی میں 1,472 notified slums ہیں صاحب، جس میں 22.87 lakhs لوگ رہتے ہیں 2011 کی مردم شماری کے حساب سے۔ جس طرح کے ٹی آر صاحب کل ہاوز میں بتا رہے تھے کہ جی ایچ ایم سی حدود میں 21 lakhs householders ہیں، یہاں کی آبادی ایک کروڑ سے زیادہ ہے اس میں سے 5 لاکھ householders اپنے خود کے نہیں بلکہ یا تو کرائے کے گھر یا سلم علاقے میں رہتے ہیں۔ آپ ایک لاکھ گھروں کو take up کر رہے ہیں یہ 1 لاکھ Double Bedroom Housing اسکیم سے ہٹ کر اور مزید 4 لاکھ housing units Double Bedroom Housing flats کی ضرورت ہے جس کو منظور کرنا چاہئے۔ اس سے ہٹ کے آسرا پنشن کے لئے لوگ apply کر رہے ہیں مگر ان کو section نہیں دیا جا رہا ہے۔ جو بھی تنہا خاتون، معذور و معمر ہیں ان کے درخواستوں کو سال کے بارہ مہینے 24x7 سال کی اساس پر قبول کرنا چاہئے۔ اس طرح سے راشن کارڈس کی جس کو بھی ضرورت ہے اگر وہ apply کرتا ہے اس کی جانچ ہونے کے بعد وہ راشن کارڈ کا حقدار بنتا ہے۔ آپ اس کو کارڈ جاری کیجئے۔ اور ایک چیز ہے، ہمیشہ یہ ہوتا رہا ہے کہ Appropriation Bill بجٹ اجلاس کے آخری دن پیش کیا جاتا ہے۔ ہمیشہ یہ ہو رہا ہے کہ Appropriation Bill ہی کے دن CAG کے رپورٹس ٹیبل کرتے ہیں۔ اس کی وجہ سے ممبرس کو وقت نہیں ملتا ہے۔ اور اس کے بارے میں بحث نہیں کر پا رہے ہیں۔ اب کی بار یہ ہوا ہے کہ اجلاس میں دو دن کی توسیع کے نام پر CAG کی رپورٹس آج بھی نہیں دی گئی اور ہم کو یہ پتہ نہیں ہے کہ اس کو ٹیبل کیے جائیں گے یا نہیں؟ اگر اس کو کل یا اس کے دوسرے دن ٹیبل کیا جاتا ہے تو آپ سے گزارش کرتا ہوں کہ CAG کی رپورٹ پر مجھے بات کرنے کا موقع دیں۔ کیوں کہ CAG کے

observations بہت important ہوتے ہیں۔ تو میں یہ بجٹ کی تائید کرتا ہوں اور فینانس منسٹر صاحب سے امید کرتا ہوں کہ اس سال کا جو بجٹ پیش کیا گیا ہے وہ fulfill ہوگا۔ Thank you

**శ్రీ టి. భానుప్రసాద రావు (స్థానికసంస్థలు – కరీంనగర్)ః–** అధ్యక్షా, మొదటగా నాకు ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. 2014లో ఎన్నికలు జరిగిన తరువాత దేశంలో ఉన్నటువంటి ప్రజలు పెద్ద ఎత్తున అటు కేంద్ర ప్రభుత్వం పైన, ఇటు తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన మన టిఆర్ఎస్ ప్రభుత్వం పైన ఆశలు పెంచుకున్నారు. అంతకుముందు కూడా ఒక ఆరు బడ్జెట్‌లు చూశాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత నాలుగు బడ్జెటులు చూడడం జరిగింది.

ముఖ్యమంత్రిగారు మరియు ఆర్థిక మంత్రిగారి దగ్గర అక్షయ పాత్రలాంటిది ఏమైనా దొరికిందేమో అనిపించే విధంగా భారీ కేటాయింపులు జరిపారు. ప్రజలు అటు మోడీగారి నుండి ఇటు కెసిఆర్‌గారి నుండి కొన్ని ప్రయోజనాలు ఆశిస్తూ పట్టం కట్టారు. ఇంకా ఈ రోజుకి కూడా దేశ ప్రజలంతా మోడీగారి వైపు ఆశగా చూస్తూనే ఉన్నారు. ఏదన్నా మంచి పథకం మోడీగారు మాకు ఇవ్వకపోతారా అని ఈ నాలుగు సంవత్సరాలుగా కళ్లు కాయలు కాసే విధంగా ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారు. అక్కడ నుండి ఒక్క పథకం కూడా ప్రజలకు అందనటువంటి పరిస్థితి నేడు మనం చూస్తున్నాము.

కాని ఇక్కడ మన ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో మన ఆర్థిక మంత్రిగారు అటు ఆసరా పింఛన్ల మొత్తం పెంచడం, ఇటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల మొత్తాన్ని పెంచడం గాని, బీడీ కార్మికులకు పింఛన్లు, దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త రెసిడెన్షియల్ స్కూల్స్‌ని పెద్ద ఎత్తున ప్రారంభించడం, దేశంలో ఏ రాష్ట్రం ఊహించడానికి కూడా వీలు లేని విధంగా ఒక్కొక్క ఇంటికి ఐదున్నర లక్షలు, ఆరున్నర లక్షల రూపాయల వ్యయంతో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం. అయితే చాలా మంది ప్రతిపక్ష పార్టీలు ఒక అపోహలో ఉన్నారు. లక్షలాది ఇళ్లు కడతామన్నారు. ఇంతవరకు ఏమీ చేయలేదు. పెద్దలు రామచంద్రరావు గారు కూడా ఇందాక దీని గురించి చెప్పారు. నేను చెప్పేది ఏమిటంటే – ఏమీ జరగడం లేదనే భ్రమల్లో ఉన్నారు కదా! ఇంకొక ఆరు నెలలు ఓపిక పట్టి, వేచి చూడండి. ఎందుకంటే డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న అనేక చోట్లకు నేను స్వయంగా వెళ్లి, చూశాను, with academic interest. ఈ రోజు మన హైదరాబాద్ నగరంలోనే లక్షలాది ఇళ్ల నిర్మాణం చాలా వేగంగా జరుగుతున్నది. మీరొక్క ఆరు నెలలు కళ్లు మూసుకుంటే ఈ రాష్ట్ర ప్రజలే కాదు, దేశ ప్రజలందరూ అబ్బురపడే విధంగా ఆ డబుల్ బెడ్ రూం ఇళ్లన్నీ కూడా ప్రజల ముందుకు రాబోతున్నాయని తెలియజేసుకుంటున్నాను.

4.20 సా. అదే విధంగా మన ఆర్థిక మంత్రి గారి ఆలోచనల్లోంచి ఉద్భవించిన హాస్టల్స్‌కు సన్నబియ్యం పథకం అద్భుతమైనది. రైతుల రుణాల మాఫీలకు సంబంధించి గతంలో కేంద్ర ప్రభుత్వం ఒకసారి చేసినా, ఏ రాష్ట్ర ప్రభుత్వం తనకు తానుగా రైతుల రుణాలను మాఫీ చేసిన చరిత్ర లేదు, ఈ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు రూ.17 వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగింది. అటు పారిశ్రామిక వర్గాలు కానీ, రైతులు కానీ, సామాన్య గృహిణులు కానీ ఎప్పుడు కరెంటు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నుంచి ఇప్పుడు 24 గంటలు నాణ్యమైన కరెంటును పొందుతున్న పరిస్థితికి వచ్చారు. ఇదంతా అక్షయ పాత్ర నుంచి ఒకటి తర్వాత ఒకటి తీసి ఇస్తున్నట్లుగా ఉంది. చేనేత కార్మికులకు ఎన్ని రకాలైన కార్యక్రమాలు చేపట్టారో ఉదయం మంత్రి కెటిఆర్ గారు చెప్పారు. కుల వృత్తులకు సంబంధించి గొల్ల, కుర్మలకు గొర్రెల పంపిణీ, నాయీబ్రాహ్మణులకు సంబంధించిన పవర్ టారిఫ్ విషయం, వాళ్లు కొత్తగా ఏదైనా చేసుకుంటామంటే లక్ష రూపాయల వరకు ఇవ్వడం, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బీడి కార్మికులకు పెన్షన్లు ఇవ్వడం లాంటివి ఎన్నో ఎప్పటికప్పుడు అక్షయ పాత్ర నుంచి ఆర్థిక మంత్రిగారు తీసి ఇస్తున్నారు, వారు ఏమి మాయ చేస్తున్నారో, ఏవిధంగా చేస్తున్నారో రాష్ట్ర ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

2014 ఎన్నికల సందర్భంగా నాకు ఎన్నో మెస్సేజ్‌లు వచ్చాయి. ఇప్పుడున్న ట్యాక్స్ వ్యవస్థను మొత్తం మారుస్తామని, ఇప్పుడున్న ట్యాక్స్ వ్యవస్థ తుప్పు పట్టింది, పన్నులు తీసేస్తామని బిజెపి నుంచి మెస్సేజ్‌లు వచ్చాయి. కానీ ఈ దేశంలో ట్యాక్స్ రీఫార్మ్స్ జరగలేదు, ఒక్క మార్పు కూడా రాలేదు. ఆరోజు ఎలా ఉందో ఈరోజు కూడా అలాగే ఉంది. రైతును యూనిట్‌గా తీసుకొని ఇన్సూరెన్స్ వర్తింపజేయమని ఈరోజు దేశవ్యాప్తంగా రైతులందరూ ప్రశ్నిస్తుంటే, కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేని పరిస్థితి ఉంది. కేవలం రూ.1.40లక్షల కోట్ల బడ్జెటున్న ఈ రాష్ట్రంలో ఎన్నో రకాలుగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంలో,

రూ.28 లక్షల కోట్ల పైచిలుకు గల కేంద్ర బడ్జెటుతో ఏమి కార్యక్రమాలు చేపడతారోనని రాష్ట్రంలో ఎదురు చూస్తున్న పరిస్థితి ఉంది. కేంద్ర అక్షయ పాత్ర ఓపెన్ అవుతుందేమోనని చూస్తుంటే, దాని నుంచి ఒక మెతుకు కూడా రాలని పరిస్థితి కనబడుతోంది. రైతాంగం గురించి, రైతుల ఆత్మహత్యల గురించి అనేక సందర్భాలలో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీల వాళ్లు మాట్లాడారు. కానీ ఏ ప్రభుత్వం కూడా ఆలోచించని విధంగా రైతుకు ఎకరానికి సంవత్సరానికి పంటకు నాలుగు వేల రూపాయల పెట్టుబడి ఇచ్చే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం పథకానికి రూపకల్పన చేస్తే, నేడు దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది. ఏవిధంగా ఇది సాధ్యమయిందని దేశం మన వైపు చూస్తోంది. ఇది నిజంగా జరగబోతోందా అని రైతులందరూ ఆలోచనలో ఉన్న సమయంలో, మా కరీంనగర్ జిల్లాకి ముఖ్యమంత్రి గారు రావడం, ఆర్థిక మంత్రి రాజేందర్ గారు కూడా ఆ వేదిక మీద ఉండడం, అక్కడి నుంచి ఈ పంట పెట్టుబడి ప్రకటన రావడం జరిగింది. ఈ ప్రకటన నుంచి తేరుకోకముందే రైతు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ ఇస్తామని ప్రకటన చేయడం ద్వారా అన్ని వర్గాలకు సంబంధించిన సమ్మిళిత అభివృద్ధిని ఏవిధంగా ముందుకు తీసుకెళుతున్నారో మనం చూస్తున్నాం.

ఒకవైపు ఈ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూనే, వీటికి ఎక్కడా కూడా అడ్డు రాకుండా సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోతుంటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావచ్చు, బిజెపి వాళ్లు ఏమన్నారంటే, కొన్ని వర్గాలకు మాత్రమే న్యాయం జరుగుతోందనే విధంగా మాట్లాడారు. తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఫలితాలు అంది సంతోషంగా ఉంటే, కులాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా వాళ్లు మాట్లాడితే దాన్ని వారి విజ్ఞతకే వదలేస్తున్నాను. ఒకవైపు ఈ సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున కొనసాగిస్తూ, దేశంలో ఈ రాష్ట్రం ఒక అత్యున్నతమైన రాష్ట్రంగా నిలబడడానికి పర్మనెంట్ సొల్యూషన్స్ తీసుకొచ్చే విషయంపై దృష్టిసారించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఈబడ్జెటులో రూ.25వేల కోట్లు కేటాయించారు, ఒక సంవత్సర కాలంలో ఇంత ఖర్చు పెడుతున్న రాష్ట్రం దేశంలో లేదు. కొత్త రాష్ట్రాలున్నాయి, మొదటి నుంచి ఉన్న రాష్ట్రాలున్నాయి. మన రాష్ట్రంలో ఖర్చు పెడుతున్నట్లుగా ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఏ రాష్ట్రంలో ఖర్చు చేయడం లేదు. ఇంతకు ముందు చెప్పినట్లు, ఒక అక్షయ పాత్ర నుంచి తీసినట్లుగా ఖర్చు పెడుతున్నారు. దీనికంతటికీ కారణం – చిత్తశుద్ధి, ఏదైనా సాధించాలనే పట్టుదల, ఈ రెండే కారణం. గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు, ఆర్థిక మంత్రి, ఇతర మంత్రివర్గ సభ్యులు అందరూ కూడా వారి వారి బాధ్యతలను పూర్తిగా ఎరిగి ఆవైపుగా కృషి చేస్తున్నారు కాబట్టే ఇదంతా సాధ్యమవుతోంది.

ఎడ్యుకేషన్‌కి సంబంధించిన విషయంలో రాత్రికి రాత్రే విద్యా వ్యవస్థను మార్చి వేయడానికి ఒక మంత్ర దండంతో ఛూ మంత్రం అంటే మారిపోయే పరిస్థితి లేదు. కొన్ని దశాబ్దాలుగా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన సందర్భం నుంచి ఈరోజు మార్పు వైపు బీజాలు పడ్డాయి. రాష్ట్రంలో ప్రారంభమైన రెసిడెన్షియల్ స్కూల్స్ దీనికి నిదర్శనం. వీటి ఫలితాలు రాబోవు నాలుగైదు సంవత్సరాలలో పూర్తి స్థాయిలో అందుతాయి. ఇంజినీరింగు విద్యలో తీసుకొచ్చిన మార్పులు, ఇతర ప్రొఫెషనల్ కాలేజీలలో తీసుకొచ్చిన మార్పుల వల్ల తప్పకుండా రాబోవు రోజుల్లో ఉన్నత విద్యా ప్రమాణాలకు అడుగులు పడుతున్నాయని తెలియజేస్తూ, మీరు సమయం అయిపోయిందని చెబుతున్నారు కాబట్టి, ఈ అప్రోప్రియేషన్ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ, జై కెసిఆర్.

**శ్రీ కాటేపల్లి జనార్థన్‌రెడ్డి (ఉపాధ్యాయుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్)ః–** అధ్యక్షా, అప్రోప్రియేషన్ బిల్లు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇంతకు ముందు సభ్యులు రామచంద్రరావు గారు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ క్రింద ఇచ్చే లక్ష రూపాయలు సరిపోయేటట్లు లేవని, అదే విధంగా అది దుర్వినియోగం కాకుండా చూడాలని చెప్పారు. ఈ సందర్భంగా నాకు ఒక సామెత గుర్తుకొస్తోంది. పెట్టనమ్మ పెట్టకపోయె, రోజూ పెట్టేది కూడా పెట్టలేదు అన్నట్లుగా ఉంది వారు మాట్లాడుతున్నది. ఈరోజు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మనం ప్రశంసించవలసిన అవసరం ఉంది. ఏదైనా మనం రూపకల్పన చేసేటపుడు రెండు విషయాలను ఆలోచిస్తాం. తాత్కాలికంగా ఏవిధంగా నివారించాలన్నది ఒకటి, శాశ్వతంగా చేపట్టే కార్యక్రమం రెండోది. ఈ బడ్జెటు రూపకల్పన కానీ, ఈ నాలుగు సంవత్సరాలలో కెసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు – ఆ రెండు విషయాలను దృష్టిలో

పెట్టుకొని చేపట్టినవే. తాత్కాలిక సహాయం అందించే విధంగా, వెంటనే ఆ కుటుంబాలను, బడుగు బలహీన వర్గాలను ఆదుకునే విధంగా ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, వితంతు పెన్షన్లు వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. ఏదైనా సరే, వారి ఆలోచన ఒక్కటే – ఆకలితో అలమటించే వారికి ఇంత అన్నం పెట్టాలనే సంకల్పం వారికుంది. తోటి వాళ్లు బిర్యానీ తింటున్నారని కాదు కానీ వాళ్లను ఆకలి నుంచి ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఇటు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి వాళ్లను ఆదుకుంటూ, వాళ్లలో మనో ధైర్యాన్ని కల్పించే విధంగా ముందుకు పోతున్నారు. రెండు – శాశ్వత నివారణోపాయాలు ఆలోచించే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే, కెసిఆర్ గారే ముఖ్యమంత్రి కాకపోయి ఉంటే, ఇన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టకపోయి ఉంటే ఈ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునే అవకాశం వచ్చేదా? అని ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. 23 మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి, కోటి రతనాల వీణ తెలంగాణను, కోటి ఎకరాల మాగాణిగా మార్చే విధంగా చర్యలు చేపట్టారు. అధ్యక్షా, మీ నాయకత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టును చూసి వచ్చాం. ఆసియా ఖండంలోనే అతి పెద్ద ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ప్రాజెక్టును చూసే భాగ్యం మాకు కలిగింది. శాశ్వతంగా ఈ తెలంగాణ ప్రజలను కరువు నుంచి విముక్తులను చేయాలనే సత్‌సంకల్పంతో ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. వ్యవసాయం అన్నది ఒక వర్గానికో, ఒక కులానికో, ఒక మతానికో సంబంధించి కాదు. అన్ని వర్గాలను అభివృద్ధి దిశలో తీసుకుపోవాలనే ఉద్దేశ్యంతో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, మన కల నిజమై వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఆవిధంగా నాలుగు సంవత్సరాలుగా అన్ని వర్గాలను అభివృద్ధి దిశలో తీసుకొచ్చే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చి, ఈవిధంగా బడ్జెటు రూపుకల్పన చేసిన ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రభుత్వానికి రెండు విజ్ఞప్తులను చేస్తున్నాను.

ఒకటి – అధ్యక్షా, మీరు కూడా ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన వారే. పిఆర్‌సి అన్నది ప్రతి ఐదు సంవత్సరాలకు జూలై ఫస్ట్ నుంచి ఎఫెక్ట్ అవుతుంది. వచ్చే జూలై ఫస్ట్, 2018కి కొత్త పిఆర్‌సి వచ్చే అవకాశం ఉంది. దానికి పిఆర్‌సి ఏర్పాటు చేస్తూ, అందులో మన తెలంగాణ ముద్ర ఉండే విధంగా, ఫస్ట్ జూలైని తొలగించి, మన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన రోజైన సెకండ్ జూన్ నుంచి ప్రతి ఐదేళ్లకు ఒకసారి పిఆర్‌సి ఎఫెక్ట్ చేస్తే బాగుంటుందని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఆవిధంగా చేస్తే మన తెలంగాణ ముద్ర ఉద్యోగులు, ఉపాధ్యాయుల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతుందనే ఉద్దేశ్యంతో ఈ సూచన చేస్తున్నాను.

రెండు – ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా ముందు విద్యాపరంగా అభివృద్ధి చేయాలి. టీచర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించిన బిఇడి, డిఇడిలకు ఒక ప్రత్యేక యూనివర్శిటీ నెలకొల్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. రీసెర్చ్ చేసి ఇంకా విద్యాపరంగా ఉపాధ్యాయులను నిష్ణాతులుగా మార్చడానికి ఒక సెపరేట్ యూనివర్శిటీ నెలకొల్పడానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

సబ్బండ వర్గాలను సంపన్న వర్గాలుగా మార్చేందుకు అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెటును రూపకల్పన చేసినందుకు దానికి పూర్తిగా మద్దతు తెలియజేస్తూ, ఈ బడ్జెటు రూపకల్పన చేసిన ఆర్థిక మంత్రిగారికి, సూచనలు ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఫారూక్ హుస్సేన్ (నామినేటెడ్):–** అధ్యక్షా, నేను మాట్లాడకూడదని అనుకున్నాను కానీ ఇప్పుడొక పది నిమిషాలు మాట్లాడాలని అనుకుంటున్నాం. రామచంద్రరావు గారు మాట్లాడిన తర్వాత నేను కూడా మాట్లాడాలనిపించింది. రామచంద్రరావు గారు పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఆయనకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు పడే బాధలు నిజంగా తెలిసి ఉండాలి. కెసిఆర్ గారు గ్రాస్ రూట్స్ నుంచి వచ్చారు కాబట్టే వారికి అన్నీ తెలుసు. ఉదయం కెటిఆర్ గారు మాట్లాడుతూ చెప్పారు. కెసిఆర్ గారు చింతమడక నుంచి దుబ్బాకకి కాలి నడకన, సైకిల్ మీద పోయి చదువుకున్న సందర్భంలో అక్కడ పద్మశాలి సామాజిక వర్గం పడే కష్టాలు, పేదవారి ఇబ్బందులు తెలుసుకున్నారని చెప్పారు. నేను ఈరోజు అడుగుతున్నాను, ముదిరాజులకు చేపలు ఇవ్వడం తప్పా? గొల్ల కుర్మలకు గొర్రెలు ఇవ్వడం తప్పా? గౌడ కులాల వారికి ఈత, తాటి చెట్లు ఇవ్వడం తప్పా? సమాజంలో అవసరం ఉన్న, అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వడం తప్పా? నాయీబ్రాహ్మణులకు సాయం చేయడం తప్పా? ఎంబిసిలకు వెయ్యి కోట్లు కేటాయించడం తప్పా? మైనారిటీలకు బిసి(ఇ)

క్రింద 12శాతం రిజర్వేషన్ ఇవ్వడం తప్పా? ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం తప్పా అని అడుగుతున్నాను.

భారతదేశం గత నాలుగు సంవత్సరాలుగా అల్లకల్లోలంగా ఉంది. ఒక దగ్గర గో రక్షణ పేరు మీద దాడులు చేస్తున్నారు, ఘర్ వాపస్ పేరు మీద, రకరకాలు హింసలు చెలరేగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల మీద దాడులు పెరిగాయి. తెలంగాణాలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం లేకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు మంత్రి నాయిని నర్సింహారెడ్డి గారు చూసుకుంటున్నారు. ఈరోజు అందరమూ సస్యశ్యామలంగా ఉన్నాం. ఒక పూట తక్కువ తినైనా ఇక్కడ హాయిగా ఉన్నామంటే దానికి కారణం శాంతిభద్రతలు సక్రమంగా ఉండడమేనని మనవి చేస్తున్నాను. నాకు ఒక కవిత గుర్తుకు వస్తోంది. **'విహరించు విరిసిన పూతోటల్లో మరియు వీధుల్లో, వధించు నీ కులుకు చూపులతో...పిడిబాకులతో కాదు'.**

سیر کرنا ہوتو چمن میں کر بازار میں رکھا کیا ہے۔
قتل کرنا ہے تو نظروں سے کر تلوار میں رکھا کیا ہے۔

یہ بات ہونی چاہئے اور یہ بات کرنی چاہئے ہندوستان میں سب لوگ مل جل کر رہنا چاہئے آپس میں بھائی بھائی کی طرح رہنا چاہئے ہیں ہم لڑنا نہیں چاہئے ہم کو آپس میں مل کر جینا چاہئے۔ کے سی آر صاحب کی سونچ ہے ایک آنکھ سے ہندو کو دیکھتے ہیں دوسری آنکھ سے مسلمان کو دیکھتے ہیں وہ دونوں کو آپس میں بھائی سمجھتے ہیں ایسے چیف منسٹر کی قیادت میں ریاست تلنگانہ چل رہی ہے میں رام چندر صاحب سے گزارش کرتا ہوں کہ یہاں پر جو لوگ گڑگڑا رہے ہیں۔ 50 سال تک کانگریس پارٹی اقتدار میں تھی 10 سال سے بھارتیہ جنتا پارٹی اقتدار میں ہے واجپائی 6 سال رہے۔ 4 سال مودی صاحب رہے' کیا حالات ہیں اس کو ہمارے بھانو بھائی نے بتایا اس سے پہلے ہمارے بھانو بھائی اور ریڈی صاحب نے بتایا کہ مرکز سے ایک روپیہ بھی نہیں آرہا تو ریاست کی اسکیمات کیسے چلیں گی؟ کیسے ڈبل بیڈ روم مکانات بنیں گے؟ کیسے شادی مبارک اسکیم پر عمل آوری ہوگی؟ کیسے ریسیڈنشیل اسکول چلیں گے؟ بتائیے۔ اگر باپ بیٹے کی مدد نہیں کرتا تو بیٹا کیسے چلے گا۔ یہ آپ کی اولاد ہے۔ عزت مآب وزیر اعظم' 29 ریاستوں کو ایک نظر سے دیکھنا چاہئے۔ راجستھان' گجرات اور مدھیہ پردیش کو ایک آنکھ سے دیکھتے ہیں تو ٹاملناڈو کو دوسری آنکھ سے دیکھتے ہیں اور پھر تلنگانہ اور آندھرا کو الگ ہی آنکھ سے دیکھتے ہیں کیوں ہم ہندوستانی نہیں ہیں؟ کیوں بھائی آپ کو دیکھنے نہیں آتا؟ کیا ہم کو دیکھنا نہیں آتا ہم بھی تو ہندوستانی ہیں اور ہم تلنگانہ والے ملک کیلئے جان دینے والے ہیں۔ آپ کو آپ کی بھارتیہ جنتا پارٹی کی سرکار کو سمجھنا ہوگا اور یہ ثابت کرنا ہوگا کہ ہم سب مل کر رہیں گے۔

ہندو' مسلم' سکھ' عیسائی
آپس میں ہیں بھائی بھائی
یہ چاروں ہیں ہندوستانی سپاہی

میرا یہ پیام تھا۔ رام چندر راؤ صاحب آپ گریجویٹ constituency سے آئے ہیں غریبوں کا دکھ درد جانتے ہیں آج ہمارے پاس برہمنوں کے لئے بھی 100 کروڑ روپے رکھے گئے ہیں وہ اس لیئے رکھے گئے ہیں کہ سابق حکومتوں میں برہمنوں کے ساتھ ناانصافی ہوئی تھی۔ اسی طرح ریڈی طبقہ کے لئے 1,000 کروڑ روپے رکھے گئے ہیں۔ ریڈی طبقہ کے لئے ریڈی بھون بنایا جارہا ہے۔ کیا بھون بنانا غلطی ہے؟ بھون بنانے کی بات کررہے تھے آپ۔۔۔

**శ్రీ కొంపల్లి యాదవరెడ్డి (శాసనసభ నియోజక వర్గం)ః-** అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు సభలో ద్రవ్య వినిమయ బిల్లు మీద చర్చించుకుంటున్నాం. ఈ బిల్లుపై చర్చకు పెద్దగా అవకాశం లేదు. ఎందుకంటే పూర్తి బడ్జెటు సమర్పించిన తర్వాత డిమాండ్లపై చర్చించి, ఈ బిల్లును మనం సభకు తీసుకురావడం జరిగింది. ఏదైనా అవకాశం ఉంటే, డిమాండ్లపై చర్చించినపుడు, మనం ఏవైనా సలహాలు ఉంటే ఇవ్వవచ్చు. దీంట్లో కేవలం రెవ్యూ మాదిరిగా, కొన్ని రంగాలకు కేటాయింపులు తక్కువ అయ్యాయనో, ఎక్కువ అయ్యాయనో చెబుతూ ముందు జాగ్రత్తగా సలహాలు ఇవ్వవచ్చును. అంత వరకు సంతోషం, కానీ ప్రతి దాని మీద చర్చించాలంటే సమయం లేదు. కానీ కొన్ని విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలని మన ఆర్థిక మంత్రి గారికి చెప్పదలుచుకున్నాను. కేంద్ర ప్రభుత్వం నుంచి ఏవైతే నిధులు రావాలో, ఏవైతే కేంద్రానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాములున్నాయో వాటి నుంచి మన కోటా తగ్గినపుడు, దాన్ని మనం ఏవిధంగా ఎదుర్కోవాలో వారు పెద్ద ఎక్సర్‌సైజ్ చేశారు, వారిని అభినందిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం రూరల్ డెవలప్‌మెంటు స్కీముల క్రింద 46 శాతం నిధులు ఈసారి తగ్గించింది. 46 శాతమంటే దాదాపు సగం పోయింది. అన్నింటికంటె అతి ముఖ్యమైన సెక్టారు రూరల్ డెవలప్‌మెంట్. అదే విధంగా సర్వశిక్షా అభియాన్‌లో కూడా తగ్గింది. పిఎం గ్రామీణ సడక్ యోజనలో తగ్గింది, నాలుగు ముఖ్యమైన సెక్టార్లకు సంబంధించి కేంద్ర నిధులు తగ్గాయి. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్‌లో 8 శాతం వరకు తగ్గిపోయింది. కేంద్ర ప్రభుత్వం బడ్జెటు ప్రవేశపెట్టిన తర్వాత, మనకొచ్చిన ఎలోకేషన్స్ చూసి ఎక్సర్‌సైజ్ చేశారు కాబట్టి కొంత సర్దుకోవడానికి వీలు కలిగింది. భవిష్యత్తులో సెంట్రల్ స్కీములకు సంబంధించి నిధులు తగ్గినపుడు ఏమి చేయాలన్న దానిపై ఇంకా పెద్ద కసరత్తు చేస్తే బాగుంటుందని నా తరఫున కోరుతున్నాను.

**4.40 సా.**

సభ్యులు రామచంద్ర రావు గారు ఒక కీలకమైన అంశాన్ని లేవనెత్తారు. నేను మాట్లాడాలనుకోలేదు కాబట్టి, కామ్‌గా ఉన్నాను. వారు చేసిన వ్యాఖ్యల గురించి

మాట్లాడక తప్పదు. వారు మాట్లాడుతూ, ఉత్తరం, దక్షిణం అంటూ డివైడ్ చేయకండి అన్నారు. ఎవరు చేశారు? మన ముఖ్యమంత్రి గారు కేంద్రం నుంచి మనకు రావలసిన వాటా రావడం లేదు, ఇది రాష్ట్రాలపైన కేంద్రం చిన్నచూపు చూసినట్లుంది అన్నారు. ఒక ఫెడరల్ స్ట్రక్చర్ ఉన్న దేశంలో ఫెడరల్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో వారు తీసుకున్న ఖచ్చితమైన నిర్ణయాన్ని, స్వాగతించాల్సిన అవసరముంది. ఎందుకంటే, చాలా రాష్ట్రాల్లో రీజినల్ పార్టీలున్నాయి. కేంద్రం వారితో అలయన్స్‌గా ఉన్న వారినే దూరం చేసుకుంటూ వస్తున్నారు. మనమూ చూస్తున్నాం. కేంద్ర ప్రభుత్వంతో అలయన్స్‌లో లేకపోయినప్పటికీ, మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఎంతో సహకరిస్తోంది. మనం వారి పార్టనర్స్‌గానే నడుస్తున్నాం. కానీ, మనకు రావలసిన నిధులు కూడా రాకపోవడం శోచనీయం.

ఉత్తర, దక్షిణ అంటూ డివైడ్ చేసింది ఎవరు? ఇది చాలా సెన్సిటివ్ విషయం. ఇంతకు ముందే తమిళనాడు నుంచి ఈ స్లోగన్ ఒకసారి రావడం జరిగింది. మళ్ళీ అటువంటి దానిని బలపరచకుండా ఉండేందుకు కేంద్రం జాగ్రత్తలు తీసుకుని ఉంటే, అటువంటి వ్యత్యాసాలు పెరగవు. కేంద్రం కొయిలేషన్ ధర్మాలను ప్రాపర్‌గా అమలు చేయకుంటే జరిగే పరిణామాలు ఇవి. ఇంతకు ముందు రెండు సార్లు ఇలా జరిగాయి. నేషనల్ ఫ్రంట్ ఒకసారి వచ్చింది, యునైటెడ్ ఫ్రంట్ ఒకసారి వచ్చింది. కేంద్రం చేసిన తప్పువల్లనే ఇలా రావడం జరిగింది. కాబట్టి, ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వానికి నేను ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. అలయన్స్‌లో ఉన్న పార్టీలను చిన్న చూపు చూసినా, రాష్ట్రాలకు రావలసిన నిధులను పూర్తిగా ఇవ్వకపోయినా ఇటువంటివి రాక తప్పదు. కాబట్టి, ఈ విషయంలో జాగ్రత్త పడవలసింది కేంద్ర ప్రభుత్వం. కేంద్రం చిన్న చూపు చూస్తోందనే భావన రాష్ట్రాలలో పెరిగితే ప్రమాదకరమవుతుందని వాళ్ళకు కూడా తెలుసు. కాబట్టి, మన నాయకుడు ఇచ్చిన స్లోగన్‌కు చాలా మంది అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నారని తమరి ద్వారా సభకు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ (శాసనసభ నియోజక వర్గం):-** ఈ రోజు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడడానికి నాకు అవకాశమిచ్చినందుకు థ్యాంక్యూ అధ్యక్షా. చాలా మంది సభ్యులు ఈ బిల్లు మీద విపులంగా మాట్లాడారు. మళ్ళీ ఆ విషయాల జోలికి పోకుండా, ఈరోజు మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగడం లేదనేందుకు ఎలాంటి సందేహం లేదు. ఎవరైనా దీనికి ఒప్పుకోవలసిందే.

గౌరవ సభ్యులు రామచంద్రరావు గారు రిజర్వేషన్స్ గురించి మాట్లాడుతూ, మత పరమైన రిజర్వేషన్స్ ఇవ్వడానికి వీలు లేదని పదే పదే చెప్పారు. ఆ విషయమై వారికి నేను ఒక క్లారిఫికేషన్ చేయదలచుకున్నాను. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వంలో ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్స్, Community as a whole ఇచ్చింది కాదు. సయ్యద్‌లను, ఖాన్‌లను, మొఘల్స్‌ను ప్రక్కకు పెట్టారు. ఎవరైతే సాంఘికంగా వెనకబడి ఉన్నారో, వారికే ఈ రిజర్వేషన్లను పరిమితం చేయడం జరిగింది. Community as a whole రిజర్వేషన్స్ ఇవ్వలేదు.

కానీ, ఇతర రాష్ట్రాల్లో గుర్జర్లకు, పటేళ్ళకు, బోడోలకు రిజర్వేషన్లు కావాలని అడుగుతున్నారు. కానీ, వాళ్ళు అడిగే రిజర్వేషన్లను మతపరమైన రిజర్వేషన్లని మాత్రం మీరు చెప్పరు. కేవలం ముస్లిమ్స్ మాట వచ్చినప్పుడే మతపరమైన రిజర్వేషన్లని అంటారు. నేను చెపేది అదే, Community as a whole we have not provided reservations only to Mohammedans. Moreover, I want to clarify one more thing, in Indra Sahaney case Supreme Court has observed and commented that every State has got right to give reservations to a particular community keeping in view that it should not exceed more than 50% reservations and in extraordinary conditions it can be - సుప్రీమ్ కోర్టు ఆదేశాలను ఆధారం చేసుకుని తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. కర్నాటకలో కూడా 50 శాతం మించి రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. ఇతర రాష్ట్రాలకు ఒక రూల్, మన రాష్ట్రానికి మరొక రూల్ ఉంటుందా? ఒకవేళ, పరిస్థితి ఇలా ఉంటే, పార్లమెంటులో చర్చకు తీసుకోవాలి కదా. పార్లమెంటులో ఈ అంశంపై చర్చకు పెట్టినప్పుడు వాస్తవాలన్నీ బయటకు వస్తాయి. కానీ, వాళ్ళకు అవసరం లేదు. వాస్తవాలు బయటికి రాకూడదు. ప్రజలకు తెలియకూడదు. కేవలం, మతపరమైన రిజర్వేషన్లు కోరుతున్నారు, ఇల్లీగల్‌గా ఉంది, రాష్ట్రాలకు ఇచ్చే అర్హత లేదు, ఇవ్వడానికి వీలు లేదు అనే మాట చెప్పడానికే వాళ్ళు పార్లమెంటులో చర్చకు పెట్టడం లేదు. కాబట్టి, పార్లమెంటులో ఈ అంశం చర్చకు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకుల పాఠశాలల గురించి కూడా రామచంద్ర రావు గారు ప్రస్తావించారు. దేశంలోని వివిధ మైనారిటీ కమ్యూనిటీల స్థితిగతులను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో సచార్ కమిటీ, రంగనాథ్ మిశ్రా వంటి కొన్ని కమిటీలను వేసింది. ముస్లిమ్స్ దళితులకన్నా అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నారని వాళ్ళ కమిటీల రిపోర్టు ఇచ్చింది. అందుకు అనేక కారణాలున్నప్పటికీ, ఆ పరిస్థితికి ప్రధానమైన కారణం వారు విద్యాపరంగా వెనకబడి ఉండడమే అని ఆ రిపోర్టుల్లో స్పష్టంగా చెప్పడం జరిగింది. అంటువంటి పరిస్థితుల్లో, కేవలం ముస్లిమ్స్‌కే కాకుండా ఎస్సీలకు, ఎస్టీలకు అందరికీ ప్రతి కులానికీ గురుకులాలు పెడితే వచ్చిన ఇబ్బందేముంది? నాకైతే అర్థమవడం లేదు. ఈ విషయంలో విభజన అనే మాటను నేను అంగీకరించను. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను కార్యక్రమాలను చాలా మంది స్వాగతిస్తున్నారు. ఒక అబ్బాయి పైన, ఒక అమ్మాయి పైన దాదాపు లక్ష రూపాయలు ఖర్చు చేసి విద్యనందిస్తున్న రాష్ట్రం మన రాష్ట్రం తప్ప దేశంలో మరే రాష్ట్రం లేదు. దానికి మేమందరం అంగీకరిస్తున్నాం. మిగిలిన వాటికి మన ఆర్థిక మంత్రివర్యులు సమాధానమిస్తారు. వారు సమర్థవంతులు. నాకు అవకాశమిచ్చినందుకు తమరికి మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను. జై తెలంగాణ.

**మిస్టర్ ఛైర్మన్:–** జరిగిన చర్చపై ఆర్థిక శాఖా మాత్యులును సమాధానమివ్వవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:–** అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లుపైన గౌరవ సభ్యులు రామచంద్ర రావు గారు, పల్లా రాజేశ్వర రెడ్డి గారు, జాఫ్రీ గారు, భాను ప్రసాద రావు గారు, జనార్థన్ రెడ్డి గారు, ఫారూక్ హుస్సేన్ గారు, యాదవ రెడ్డి గారు, పెద్దలు ఫరీదుద్దీన్ గారు చర్చలో పాల్గొనడం జరిగింది.

సభ్యులు రామచంద్రరావు గారు విద్యావేత్త కాబట్టి, వారు విద్య మీద ఎక్కువ ఫోకస్ చేశారు. వారు ఏదైతే అంశాన్ని చెప్పారో, మన ఉద్యమ నాయకులైన కెసిఆర్ గారు ఉద్యమ కాలంలో అనేక సార్లు ఆ మాటే చెప్పారు. మీరూ, మేమూ అనేక సార్లు వారి నోటి నుండి విన్న ఆ మాట ఏమిటంటే, "నా ఊర్లో నేనున్నా, ఇంకొక వ్యక్తి ఉన్నాడు. నేను కాస్త ఉన్న వాడిని కాబట్టి, నా కొడుకును చదివించుకోగలిగాను. నా కొడుకు చదువుకొని ఎంతో గొప్పగా ఎదిగాడు. కానీ, నాతోపాటు వ్యవసాయం చేసినటువంటి ఫలానా మల్లయ్య గారి కొడుకు చదువుకోకపోవడం వల్ల ఇవ్వాల్టికీ ఆయన జీవితం గట్లే ఉన్నది". ఈ మాట చెప్పి తక్కున వారనే మాట ఏమిటంటే, విద్య మీద పెట్టేటువంటి ఖర్చు అని ప్రభుత్వం చెబుతున్న మాట ఏదైతే ఉందో, దానిని ఖర్చులాగా కాకుండా ఇన్వెస్ట్‌మెంట్ లాగా భావించేటువంటి కల్చర్ రావాలని ఆరోజే వారు చెప్పారు.

ఆ ఆలోచన నుంచే వచ్చిన కార్యక్రమమే 'కెజి టు పిజి విద్య' కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని చేపట్టడమే అంతిమ పరిష్కారంగా వారు భావించారు కాబట్టే, దాన్ని బాజాప్తా మ్యానిఫెస్టోలో మేము పెట్టుకున్నాం. 2004వ సంవత్సరంలో నాతోపాటుగా నాయిని నరసింహారెడ్డి గారు కూడా సభలో ఉన్నారు. ఆరోజు వారు మంత్రిగా ఉన్నారు. నేను కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికై ఆరోజు సభలోకి వచ్చాను. ఆ రోజు అబ్దుల్ కలాం గారు వచ్చి జాయింట్ సెషన్‌ను అడ్రస్ చేసినటువంటి సభలో కొత్త ఎమ్మెల్యేగా నేను ఉండగలగడం, నాకు చాలా గొప్ప భాగ్యం. అనేక రకాల ఊహాగానాలు, అనేక రకాల ఆలోచనలు మదిలో ఘర్షిస్తున్న సందర్భమది. వారు మాట్లాడిన తరువాత, వారు ఒక అప్పీల్ చేశారు. మీకు ఏమైనా డౌట్స్ ఉన్నా, మీరు నాకేమైనా సూచనలివ్వాలన్నా, లేదూ మీ ఆలోచనల మీద నా అభిప్రాయం తెలుసుకోవాలనుకున్నా ఒక చిట్టీ మీద రాసి పంపాలని కోరారు. నేను కూడా ఒక చిట్టీ పైన అబ్దుల్ కలాం గారికి రాసి పంపించాను. అయ్యా, మీరు దేశ ప్రథమ పౌరులు. ఈ దేశాన్ని పట్టి పీడిస్తున్న కులతత్వం, మతతత్వం, ఆశ్రిత పక్షపాతం, లంచగొండితనం, అన్నింటికీ మిక్కిలిగా అసమానతలు అంతం కావాలంటే మీరు ఏమి జవాబు చెప్తారని అడిగాను. ఆ సభలో మన చారి గారు కూడా ఉన్నారు. మా ఫరీదుద్దీన్ భాయ్ అప్పుడు మంత్రిగా ఉండి ఉండొచ్చు. అబ్దుల్ కలాం గారు అప్పుడు ఉపన్యాసం ఇవ్వలేదు. వారు "An Elementary Teacher and a parent can eradicate all those things." అని ఒక్కటే మాటను చెప్పిన మహనీయుడు, డా.ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారు.

(బల్లలు చరచడం ద్వారా సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తపరిచారు)

అంటే, విద్య అనేది దేశ అభివృద్ధిలో ఎంత గొప్ప పనిముట్టు అనేది వారు చెప్పిన మాటను బట్టి మనకు అర్థమవుతుంది. కొఠారి గారు చెప్పినా, అబ్దుల్ కలాం గారు చెప్పినా, కెసిఆర్ గారు చెప్పినా, మీరు ఇవాళ మాట్లాడినా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొట్టమొదటి ప్రయారిటీ, అంతిమ తెలంగాణ లక్ష్యమైన బంగారు తెలంగాణ సాధన కోసం ముఖ్య సాధనం 'విద్య' అని గుర్తించిన ప్రభుత్వం మన ప్రభుత్వమేనని,